


PRAJA PRASHNA
# ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267
తెలుగు దినపత్రిక




సంపుటి: 5 సంచిక: 205, పేజీలు - 08

బుధవారం, జనవరి 7, 2026 వెల: 5 రూ/.

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD

## మెట్రో రైల్ స్టాఫ్ క్వార్టర్స్ లో అగ్ని ప్రమాదం

**- కుటుంబం మొత్తం సజీవ దహనం**



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఢిల్లీలో విషాదకర ఘటన చోటు చేసుకుంది. ఢిల్లీ మెట్రో రైల్ లిమిటెడ్ స్టాఫ్ క్వార్టర్స్ లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు సజీవ దహనం అయ్యారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. పోస్ట్ మార్టమ్ కోసం ఆసుపత్రికి తరలించారు. ఢిల్లీ వాయువ్య ప్రాంతంలోని

2లో..

# గ్యాప్‌లో కమలం

**- తెలంగాణలో బీజేపీ నయా స్ట్రాటజీ**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) మున్సిపల్ ఎన్నికలు త్వరలో తెలంగాణలో జరగనున్నాయి. అయితే మున్సిపల్ ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడుతున్న సమయంలో బీఆర్ఎస్ లో సంక్షోభం మరో పార్టీకి అనుకూలంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. కల్వకుంట్ల కవిత ఇకపై తనకు బీఆర్ఎస్ తో సంబంధం లేదని స్పష్టం చేశారు. మరొక కొత్త పార్టీ కూడా పెడతామని తెలిపారు. అయితే కాంగ్రెస్ అధికారంలో ఉండటంతో కొంత అసంతృప్తి ప్రజల్లో కనిపిస్తుంది. అదే సమయంలో బీఆర్ఎస్ లో అంతర్గత సంక్షోభంతో ఇబ్బంది పడుతుంది. ఈ పరిస్థితుల్లో పట్టణ ప్రాంతాల్లో బలంగా ఉన్న బీజేపీ ఈ గ్యాప్ ను తమకు అనుకూలంగా మలుచుకోవడానికి ప్రయత్నాలు ప్రారంభించింది. పట్టణ ప్రాంతాల్లో పట్టున్న బీజేపీకి గెలుపు పెద్ద కష్టమేమీ కాకపోవచ్చంటున్నారు.

**- రెండు పార్టీలపై..**

బీజేపీ తెలంగాణలో బలపడుతూ వస్తుంది. బీఆర్ఎస్ లో లుకలుకలు, కాంగ్రెస్ పై ఉన్న అసంతృప్తిని తమకు అనుకూలంగా మలచుకోవాలని ఇప్పటికే బీజేపీ నేతలు సమావేశమై మున్సిపల్ ఎన్నికల్లో వ్యూహాలపై చర్చించారు. ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ ఎంపీలతో జరిగిన భేటీలో కూడా తెలంగాణలో మరింత బలపడాల్సిన అవసరం ఉందని చెప్పిన నేపథ్యంలో ఇప్పుడు సమిష్టిగా కలసి పనిచేయాలని కేంద్ర నాయకత్వం

2లో..

## మెరిట్ ఉంటే రిజర్వ్డ్ అభ్యర్థులూ జనరల్ కోటాలోకే

**- సుప్రీం కోర్టు సంచలన తీర్పు**




న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) దేశంలో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో రిజర్వేషన్ల అమలుపై సుప్రీం కోర్టు మరోసారి చారిత్రక తీర్పును వెలువరించింది. cజనరల్ కేటగిరీc లేదా ఓపెన్ కేటగిరీ అనేది కేవలం అగ్రవర్ణాల కోసం కేటాయించిన ప్రత్యేక విభాగం కాదని అది కులమతాలకు అతీతంగా మెరిట్ ఉన్న ప్రతి ఒక్కరికీ చెందుతుందని ధర్మాసనం స్పష్టం చేసింది. రాజస్థాన్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థిస్తూ జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసిహ్‌లతో కూడిన ధర్మాసనం ఈ కీలక ఆదేశాలు జారీ చేసింది.

2లో..

## సక్సెస్ ఇచ్చే కిక్ అద్భుతంగా ఉంటుంది

**- సీఎం అధ్యక్షతన ఎస్ఐపీబీ సమావేశం**

**- 2026లోనూ పెట్టుబడుల ఫ్లో ఏపీ వైపే ఉండాలి**
**- అధికారులకు చంద్రబాబు దిశానిర్దేశం**
**- టీమ్ వర్క్ తోనే గతేడాది ఉత్తమ ఫలితాలు సాధించామని వెల్లడి**
**- ఇకమీదట కూడా అదే జోరు కొనసాగించాలని సూచన**



అమరావతి (ప్రశ్న న్యూస్) 2025లో సాధించిన విజయాలను స్ఫూర్తిగా తీసుకుని, 2026లోనూ అదే ఉత్సాహంతో పనిచేసి ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులకు ప్రధాన గమ్యస్థానంగా నిలపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. టీమ్ వర్క్‌తో పనిచేయడం వల్లే గతేడాది ఉత్తమ ఫలితాలు సాధించామని, ఇదే జోరును రానున్న కాలంలోనూ కొనసాగించాలని మంత్రులకు, అధికారులకు ఆయన

2లో..

## చట్టం ఊరుకోదు.. లోపలేస్తది

**- మరోసారి సజ్జనార్ మాస్ వార్నింగ్**




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) చైనా మాంజా దాచుకున్నా, అమ్మినా, వాడినా చట్టం ఊరుకోదు, లోపలేస్తది!ః అంటూ హైదరాబాద్ సీపీ సజ్జనార్ మరోసారి మాస్ వార్నింగ్ ఇచ్చారు. సంక్రాంతి పండుగ వేళ గాలిపటాలు ఎగురవేయడం ఆనవాయితీగా వస్తున్నా ఆ సరదా ఇతరుల ప్రాణాలకు శాపంగా మారకూడదన్నారు. పర్యావరణానికి, పక్షులకు, వాహనదారులకు

2లో..

## కుటుంబం అన్నాక సమస్యలు ఉంటాయి ఏదైనా ఉంటే ఇంట్లో కొట్లాడాలి

**- కవిత కన్నీరుపై కేటీఆర్ ఫస్ట్ రియాక్షన్**

**- రేవంత్‌కు కనీస భౌగోళిక జ్ఞానం కూడా లేదని ఎద్దేవా**
**- సీనియర్లను తొక్కేసి సీఎం అయ్యాడని విమర్శ**
**- బీఆర్ఎస్ కు కడియం శ్రీహరి ద్రోహం చేశారన్న కేటీఆర్**



అమరావతి (ప్రశ్న న్యూస్) కుటుంబం అన్నాక సమస్యలు ఉండటం సహజమని, అక్కడక్కడ అలుగుడు, గులుగుడు లేకపోతే అది అసలు కుటుంబమే కాదనిc కేటీఆర్ వ్యాఖ్యానించారు. కవిత శాసనమండలిలో కన్నీటి ప్రకటన తర్వాత జనగామలో నిర్వహించిన సర్పంచ్‌ల సన్మాన కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడారు. ఈ సందర్భంగా పరోక్షంగా కీలక వ్యాఖ్యలు చేశారు. కుటుంబం అన్నాక సమస్యలు ఉంటాయి. అక్కడక్కడ అలుగుడు, గులుగుడు ఉంటది. లేకుంటే కుటుంబమే కాదు. ఏదైనా ఉంటే ఇంట్లో అనుకోవాలి, కలిసి కొట్లాడాలన్నారు.

2లో..

## ఆ అక్రమ నిర్మాణాలను తొలగించండి

**- సీఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి లేఖ**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మంగళవారం లేఖ రాశారు. వరంగల్ కోట భూములకు సంబంధించి అనేక అంశాలను ఈ లేఖలో ప్రస్తావించారు. వరంగల్ కోట భూములను భారత పురావస్తుశాఖకు చెందినవిగా గుర్తించాలని కిషన్‌రెడ్డి కోరారు. కోట భూముల్లో చేపట్టిన అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డికి సూచించారు. సుమారు

2లో..

## తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్ కాదు.. దిక్సూచీ

**- 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యం**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ ఒక దిక్సూచి వంటిదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అభివర్ణించారు. ఇది కేవలం ప్రభుత్వ నివేదికో లేదా రాజకీయ ప్రణాళికా పత్రమో కాదని, మన పిల్లల భవిష్యత్తుకు నిర్దేశించిన ఒక బలమైన మార్గమని స్పష్టం చేశారు. 1991 నుండి ప్రతి దశాబ్దంలో రాష్ట్ర జీఎస్‌డీపీ రెట్టింపు అవుతూ ప్రస్తుతం 200 బిలియన్ డాలర్లకు చేరుకుందన్నారు. 2047 నాటికి రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే తమ లక్ష్యమని ఆయన ప్రకటించారు. అభివృద్ధి అంటే కేవలం హైదరాబాద్ మాత్రమే కాదని, రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలకు కూడా దాని ఫలాలు అందాలని డిప్యూటీ సీఎం ఉద్ఘాటించారు. ఇందుకోసం క్యూర్, ప్యూర్, రేర్ అనే మూడు అంచెల ప్రాదేశిక భౌగోళిక విధానాన్ని ప్రవేశపెట్టామన్నారు. ఔటర్ రింగ్ రోడ్ లోపల కోర్ అర్బన్ రీజియన్ కింద ఏఐ, హెల్త్ సిటీలతో కూడిన ఃభారత్ ఫ్యూచర్ సిటీః ని, ఓఆర్ఆర్-ప్రాంతీయ రింగ్ రోడ్ మధ్య పెరి-అర్బన్ రీజియన్ కింద తయారీ, లాజిస్టిక్స్ హబ్‌లను, ఆర్ఆర్ఆర్ ఆవతల రూరల్ అగ్రి

2లో..

## కోనసీమలో ఓఎన్జీసీ గ్యాస్ బ్లోఔట్

**- తగ్గుముఖం పట్టిన నిప్పుల సెగ**
**- ఊపిరి పీల్చుకుంటున్న కోనసీమ - రంగంలోకి ఢిల్లీ నిపుణులు**



అమరావతి (ప్రశ్న న్యూస్) కోనసీమ వాసులను నిదుర లేకుండా చేసిన ఇరుసుమండ ఓఎన్జీసీ గ్యాస్ బ్లోఔట్ అదుపులోకి వస్తోంది. మలికీపురం మండలంలోని ఇరుసుమండ గ్రామంలో సోమవారం మధ్యాహ్నం ప్రారంభమైన అగ్ని కీలలు స్థానికులను తీవ్ర భయాందోళనలకు గురి చేసింది. అయితే ఓఎన్జీసీ సిబ్బంది, ప్రభుత్వం యంత్రాంగం సమన్వయంతో చేసిన పోరాటం ఫలితంగా మంటలు కాస్త తగ్గుముఖం పడుతున్నాయి. ఒక వైపు ఆకాశాన్ని అంటేలా ఎగిసిపడుతున్న మంటలు, మరోవైపు భూమి నుంచి వణికించే శబ్దాల మధ్య కోనసీమ వాసులు గడిపిన క్షణాలు వర్ణనాతీతం. ఈ సంక్షభ సమయంలో ప్రభుత్వం తీసుకున్న తక్షణ నిర్ణయాలు, అత్యాధునిక సాంకేతికత వినియోగం

2లో..

## హైదరాబాద్‌కు నిరంతరాయంగా నీరు

**- రూ.8000 కోట్లతో ఓఆర్ఆర్ చుట్టూ వాటర్ గ్రిడ్**




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) భాగ్యనగర ప్రజల తాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా హైదరాబాద్ మహానగర పాలక సంస్థ జలమండలి ఒక బృహత్ ప్రణాళికను సిద్ధం చేసింది. నగరానికి నిరంతరాయంగా, ఎలాంటి అంతరాయం లేకుండా నీటిని సరఫరా చేసే లక్ష్యంతో ఏకంగా రూ.8,000 కోట్ల అంచనా వ్యయంతో భారీ ప్రాజెక్టును ప్రతిపాదించింది. ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) వెంబడి ఒక వాటర్ రింగ్ మెయిన్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయాలన్న ఈ ప్రతిపాదనకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక (డీపీఆర్) కూడా పూర్తయింది. త్వరలోనే దీన్ని పరిపాలన, ఆర్థిక అనుమతుల కోసం రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

**- ప్రస్తుత సమస్యలకు శాశ్వత పరిష్కారం**

ప్రస్తుతం హైదరాబాద్‌లో పాక్షకంగా లీనియర్ పైప్‌లైన్ వ్యవస్థ అమల్లో ఉంది. దీనివల్ల ప్రధాన పైప్‌లైన్‌లో ఎక్కడైనా మరమ్మతులు వచ్చినా లేదా ఏదైనా సాంకేతిక సమస్య తలెత్తినా, ఆ లైన్‌పై ఆధారపడిన లక్షలాది మందికి గంటల తరబడి, కొన్నిసార్లు రోజుల తరబడి నీటి సరఫరా నిలిచిపోతోంది.

2లో..

## తెలంగాణలో జిల్లాల పునర్వ్యవస్థీకరణ

**- అసెంబ్లీలో మంత్రి పొంగులేటి కీలక ప్రకటన**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో గత ప్రభుత్వం చేపట్టిన జిల్లాల విభజన అశాస్త్రీయంగా ఉందని, దీనివల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అసెంబ్లీ వేదికగా స్పష్టం చేశారు. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం, కొందరిని సంతృప్తి పరచడం కోసమే గతంలో జిల్లాల విభజన జరిగిందని ఆయన ఆరోపించారు. ఒకే నియోజకవర్గంలోని మండలాలు వేర్వేరు జిల్లాల్లో కలవడం వల్ల అటు పాలనాపరంగా, ఇటు ప్రజలకు సేవలందడంలో తీవ్ర జాప్యం జరుగుతోందని, ఈ లోపాలను సరిదిద్దాల్సిన అవసరం ఉందని ఆయన ఉద్ఘాటించారు.

**- గత ప్రభుత్వ అశాస్త్రీయ విభజన వల్ల ప్రజలకు సమస్యలు**

అశాస్త్రీయ విభజన వల్ల ప్రజలు, అధికారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఉదాహరణకు, ఒకే నియోజకవర్గంలోని మండలాలు మూడు, నాలుగు వేర్వేరు జిల్లాల్లో కలిసి ఉండటం వల్ల అటు ఎమ్మెల్యేలకు, ఇటు సామాన్య ప్రజలకు పాలన దూరమైందని వివరించారు.అందుకే జిల్లాల సరిహద్దులను, రెవెన్యూ డివిజన్లను పునర్ వ్యవస్థీకరించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోందని మంత్రి ప్రకటించారు. పాలనను ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, భౌగోళిక పరిస్థితులు, ప్రజల సౌకర్యాలను



దృష్టిలో ఉంచుకుని ఈ మార్పులు ఉంటాయని వివరించారు. ముఖ్యంగా మండల కేంద్రాలకు దూరంగా ఉన్న గ్రామాలను సమీపంలోని మండలాల్లో కలపడం, అలాగే అవసరమైన చోట కొత్త రెవెన్యూ

2లో..

# మెట్రో రైల్ స్టాఫ్ క్వార్టర్స్ లో అగ్ని ప్రమాదం

ఆదర్శ్ నగర్, మజ్లిస్ పార్క్ మెట్రో స్టేషన్ సమీపంలోని ఈ ఘటన సంభవించింది. ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ లో పని చేసే ఉద్యోగుల అధికారిక నివాస సముదాయాలు ఉన్నాయి ఇక్కడ. డీఎంఆర్సీకి చెందిన మేనేజర్ స్థాయి నుండి చాలామంది ఉద్యోగులు ఇక్కడ నివసిస్తోన్నారు. ఈ స్టాఫ్ క్వార్టర్స్‌లో ఈ తెల్లవారుజామున అగ్నిప్రమాదం సంభవించింది. భారీగా మంటలు చెలరేగాయి.వేకువజామున 2:39 నిమిషాల సమయంలో మజ్లిస్ పార్క్ మెట్రోకు ఎదురుగా ఉన్న ఎఫ్ బ్లాక్ క్వార్టర్స్‌లో మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు సజీవ దహనం అయ్యారు. వారిని అజయ్ విమల్ (42), ఆయన భార్య నీలమ్ (38), వారి కుమార్తె జాన్వి (10)గా గుర్తించారు. ఎఫ్ బ్లాక్ బిల్డింగ్ అయిదో అంతస్తులోని ఫ్లాట్‌లో వారు నివసిస్తోన్నారు. సమాచారం అందిన వెంటనే ఢిల్లీ ఫైర్ సర్వీసెస్ అధికారులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టారు. ఇంట్లో అన్ని గృహోపకరణాలు కాలిపోయాయి. అగ్నికీలలు ఇతర నివాసాలు, ఫ్లాట్లకు వ్యాపించకుండా ఉండటానికి ఆరు ఫైరింజిన్లతో అదుపు చేయాల్సి వచ్చిందంటే దీని తీవ్రత ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. సుమారు గంటపాటు నిరంతరాయంగా సిబ్బంది పని చేశారు. తెల్లవారు జామున 3:25 నిమిషాలకు మంటలు అదుపులోకి వచ్చాయి. మంటలు ఆర్పివేసిన అనంతరం ఫ్లాట్ నుండి మృతదేహాలను అగ్నిమాపక సిబ్బంది వెలికితీశారు. ఈ క్రమంలో ఫైర్‌మెన్ రాకేష్ చేతికి గాయాలయ్యాయి. ఆయనను జగ్జీవన్ రామ్ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం డిశ్చార్జ్ చేశారు. ఈ ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. దీనిపై దర్యాప్తు కొనసాగుతోంది.

# గ్యాప్ లో కమలం

రాష్ట్ర నాయకులను ఆదేశించినట్లు తెలిసింది. రెండు పార్టీల కంటే బీజేపీ మేలు అన్న భావనను ప్రజల్లోకి బలంగా తీసుళ్లగలగాలని నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర నాయకత్వం జిల్లాల వారీగా పార్టీ బలోపేతం చేసే బాధ్యతలను ఇతర రాష్ట్రాల నేతలకు ఇన్ ఛార్జులుగా నియమించే అవకాశాలున్నాయని సమాచారం.

### - స్థానిక సంస్థల్లో బలపడితేనే..

స్థానిక సంస్థల్లో బలపడితేనే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అధికారానికి దగ్గర దారి అవుతుందని బీజేపీ మున్సిపల్ ఎన్నికలను సీరియస్ గా తీసుకుంది. పంచాయతీ ఎన్నికల్లో అనుకున్న రీతిలో ఫలితాలు రాకపోవడంతో మున్సిపల్ ఎన్నికలపైనైనా సీరియస్ గా దృష్టి పెట్టాలని చూస్తుంది. గతంలో జరిగిన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికలలో మంచి ఫలితాలు రాబట్టడంతో ఈసారి కూడా పట్టణాల్లో గ్రిప్ పెంచుకోవడానికి కమలం పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుంది. రెండు పార్టీలు ప్రజల సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యాయని చెప్పి, కేంద్రం నుంచి నిధులు తెచ్చి పట్టణాలను బాగు చేస్తామన్న నినాదంతో బీజేపీ నేతలు జనం ముందుకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. మొత్తం మీద కాంగ్రెస్, బీఆర్ఎస్ ల మీద ఉన్న అసంతృప్తిని క్యాష్ చేసుకునేందుకు కమలం పార్టీ పడుతున్న శ్రమ ఏ రకంగా ఫలితాలనిస్తుందన్నది చూడాలి.

# మెరిట్ ఉంటే రిజర్వ్‌డ్ అభ్యర్థులూ జనరల్ కోటాలోకే

### - అసలేమిటీ వివాదం.?

2022లో రాజస్థాన్ హైకోర్టులో జూనియర్ జ్యుడీషియల్ అసిస్టెంట్, క్లర్క్ గ్రేడ్-II పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్ విడుదల అయింది. రాత పరీక్ష ఫలితాల అనంతరం ఒక విచిత్రమైన పరిస్థితి నెలకొంది. ఎస్సీ, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ వంటి రిజర్వ్‌డ్ కేటగిరీల కటాఫ్ మార్కులు, జనరల్ కేటగిరీ కటాఫ్ కంటే ఎక్కువగా నమోదు అయ్యాయి. దీనివల్ల జనరల్ కటాఫ్ కంటే ఎక్కువ మార్కులు సాధించినప్పటికీ తమ సొంత కేటగిరీ కటాఫ్ కంటే తక్కువ మార్కులు వచ్చిన పలువురు రిజర్వ్‌డ్ అభ్యర్థులు తదుపరి టైపింగ్ టెస్టుకు అనర్హులు అయ్యారు. దీనిని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై రాజస్థాన్ హైకోర్టు అభ్యర్థులకు అనుకూలంగా తీర్పునివ్వగా హైకోర్టు అడ్మినిస్ట్రేషన్ సుప్రీం కోర్టును ఆశ్రయించింది.

### - సుప్రీంకోర్టు ఇచ్చిన కీలక వివరణలివే

సుప్రీంకోర్టు తన తీర్పులో రిజర్వేషన్ల ప్రాథమిక సూత్రాలను అత్యంత స్పష్టంగా వివరించింది. ముఖ్యంగా ఒక రిజర్వ్‌డ్ కేటగిరీ అభ్యర్థి ఎలాంటి సడలింపులు (వయోపరిమితి లేదా ఫీజు వంటివి) కోరకుండా.. కేవలం మెరిట్ ద్వారా జనరల్ అభ్యర్థుల కంటే ఎక్కువ మార్కులు సాధిస్తే అతన్ని ఃఓపెన్ః అభ్యర్థిగానే పరిగణించాలని చెప్పింది. అలాగే ఓపెన్, అన్‌రిజర్వ్‌డ్ అనే పదాలకు అర్థం అది ఏ వర్గానికి కేటాయించబడలేదని మెరిట్ జాబితా తయారు చేసేటప్పుడు ముందుగా ఃఓపెన్ః సీట్లను కేవలం మార్కుల ఆధారంగానే భర్తీ చేయాలని తెలిపింది. అందులో రిజర్వ్‌డ్ అభ్యర్థులు ఉన్నా వారిని సాధారణ కోటాలోనే లెక్కించాలని క్లారిటీ ఇచ్చింది. అంతేకాకుండా రిజర్వ్‌డ్ అభ్యర్థులు జనరల్ కోటాలోకి మారడాన్ని తప్పుగా చూడకూడదని కోర్టు తెలిపింది. ఇది రాజ్యాంగంలోని అధికరణలు 14, 16 కల్పిస్తున్న సమానత్వపు హక్కు అని పేర్కొంది. ఒకవేళ రిజర్వ్‌డ్ కేటగిరీ కటాఫ్ ఎక్కువగా ఉండి, జనరల్ కటాఫ్ తక్కువగా ఉన్నప్పుడు జనరల్ కటాఫ్ దాటిన ప్రతి ఒక్కరినీ (వారి కేటగిరీతో సంబంధం లేకుండా) ఓపెన్ లిస్టులోకి చేర్చాల్సిందేనని స్పష్టం చేసింది. ఇంద్ర సాహ్నీ, సౌరవ్ యాదవ్ కేసుల్లోని గత తీర్పులను కోర్టు ఈ సందర్భంగా ఉదహరించింది. కేవలం అప్లికేషన్ ఫామ్‌లో రిజర్వ్‌డ్ అని టిక్ చేసినంత మాత్రాన ఆ అభ్యర్థి జనరల్ సీటుకు అనర్హుడు కాదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ తీర్పుతో దేశవ్యాప్తంగా వివిధ ఉద్యోగ నియామకాల్లో మెరిట్ ఉన్న రిజర్వ్‌డ్ అభ్యర్థులకు జనరల్ కోటాలో చోటు దక్కడం మరింత సులభతరం కానుంది.

# స్పేస్ ఇచ్చే కిక్ అద్భుతంగా ఉంటుంది

దిశానిర్దేశం చేశారు. ఈ ఏడాది కూడా పెట్టుబడుల ప్రవాహం మన రాష్ట్రం వైపే ఉండాలని అన్నారు. మంగళవారం నాడు సచివాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన 14వ రాష్ట్ర స్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపీబీ) సమావేశంలో రూ.19,391 కోట్ల విలువైన పెట్టుబడులకు ఆమోదం తెలిపారు. ఈ పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలో 11,753 మందికి కొత్తగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.

సమావేశం ప్రారంభంలో మంత్రులు, అధికారులు ముఖ్యమంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, c2025లో అందరం కలిసికట్టుగా పనిచేయడం వల్లే రాష్ట్రానికి తిరిగి బ్రాండ్ ఇమేజ్ వచ్చింది. గత ప్రభుత్వ హయాంలో దెబ్బతిన్న ప్రతిష్టను పునరుద్ధరించి, గూగుల్, టాటా, జిందాల్, అదానీ, రిలయన్స్ వంటి దిగ్గజ సంస్థలను రాష్ట్రానికి తీసుకురాగలిగాం. ఈ నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా అధికారులు బాధ్యతగా వ్యవహరించాలి,c అని స్పష్టం చేశారు.

### - పర్యాటక రంగ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధికి విస్తృత అవకాశాలు ఉన్నాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. cసూర్యలంక అత్యంత సురక్షితమైన బీచ్. దాని అభివృద్ధికి ఒక మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలి. 15 కిలోమీటర్ల మేర కాలుష్య రహిత బీచ్ ఫ్రంట్‌ను అభివృద్ధి చేసి, రిసార్ట్స్‌కు బ్రాండింగ్ కల్పించాలి. మాల్దీవుల తరహాలో సూళ్లూరుపేట సమీపంలోని చిన్న చిన్న ద్వీపాలను ఃఐల్యాండ్ టూరిజంఃగా తీర్చిదిద్దాలి.

పాపికొండలు–పోలవరం, కోనసీమ, పులికాట్, విశాఖ క్లస్టర్లను పర్యాటకంగా అభివృద్ధి చేయాలి. 2000 ఏళ్ల చరిత్ర ఉన్న తిమ్మమ్మ మర్రిమానుకు గూగుల్ మ్యాపింగ్ చేయించి ప్రపంచానికి పరిచయం చేయాలి. ఆవకాయ్, ఫ్లెమింగో, గండికోట వంటి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలిc అని అధికారులకు సూచించారు.

### - రైతులకు మేలు చేసే ఫుడ్ ప్రాసెసింగ్

ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఏపీ ఛాంపియన్‌గా నిలవాలని సీఎం ఆకాంక్షించారు. cతిరుపతి ప్రాంతానికి మరిన్ని ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు రావాలి. రైతులు పండించిన ఉద్యాన పంటలకు విలువ జోడింపు (వాల్యూ అడిషన్) జరిగితేనే వారికి గరిష్ట ప్రయోజనం దక్కుతుంది. భవిష్యత్తులో పెరగనున్న ఉద్యాన ఉత్పత్తులకు అనుగుణంగా ప్రాసెసింగ్ యూనిట్లను ప్రోత్సహించాలి,c అని వివరించారు. ఈ సందర్భంగా పాలసీల అమలులో ఎలాంటి మినహాయింపులు ఉండకూడదని, అందరికీ సమాన అవకాశాలు కల్పించాలని స్పష్టం చేశారు.

అనంతరం సీఎం చంద్రబాబు ఃఏపీ ఐటీ ఇన్ఫ్రా కనెక్ట్ః పోర్టల్‌ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో మంత్రులు నారా లోకేశ్, పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు, నారాయణ, ఇతర మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# చట్టం ఊరుకోదు.. లోపలేస్తది

ప్రాణసంకటంగా మారిన ఃచైనీస్ మాంజాః వాడకంపై ఉక్కుపాదం మోపుతామని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు నిషేధిత మాంజా విక్రేతలు, వినియోగదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించారు.చైనీస్ మాంజాను విక్రయించినా, రహస్యంగా నిల్వ ఉంచినా పర్యావరణ పరిరక్షణ చట్టం–1986 ప్రకారం కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని సీపీ హెచ్చరించారు. ఈ ప్రమాదకరమైన మాంజాను ఇతర రాష్ట్రాల నుండి నగరానికి చేరవేస్తున్న ట్రాన్స్‌పోర్ట్ ఏజెన్సీలు, పార్శిల్ సర్వీసులపై కూడా నిఘా పెంచామని, నిబంధనలు అతిక్రమిస్తే ఏజెన్సీ యజమానులను సైతం నిందితులుగా పరిగణిస్తామని తెలిపారు. నగరంలోని అన్ని జోన్లలో టాస్క్‌ఫోర్స్, స్థానిక పోలీసులు నిరంతరం ఆకస్మిక దాడులు నిర్వహిస్తారని వెల్లడించారు.చైనీస్ మాంజా తయారీలో ప్లాస్టిక్, సింథటిక్ పదార్థాలతో పాటు గాజు పెంకుల మిశ్రమాన్ని పూతగా వాడతారు. దీనివల్ల గాలిపటాలు ఎగురవేసే పిల్లల వేళ్లు తెగిపోవడమే కాకుండా, వాహనదారుల మెడలకు చుట్టుకుని ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని సీపీ వివరించారు. అలాగే ఈ మాంజాలో ఉండే మెటాలిక్ పదార్థాల వల్ల విద్యుత్ తీగలకు తగిలినప్పుడు విద్యుత్ షాక్ తగిలే అవకాశం ఉందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు కేవలం సంప్రదాయ నూలు దారాలను మాత్రమే అందించి పర్యావరణ హితంగా పండుగ జరుపుకునేలా చూడాలని కోరారు. నగర పౌరులు కూడా ఈ సామాజిక బాధ్యతలో భాగస్వాములు కావాలని సీపీ పిలుపునిచ్చారు. ఎక్కడైనా నిషేధిత మాంజా విక్రయాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 లేదా హైదరాబాద్ పోలీస్ వాట్సాప్ నెంబర్ o91 9490616555 కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. పక్షుల స్వేచ్ఛను, మనుషుల ప్రాణాలను కాపాడుతూ పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆయన సూచించారు.

# కుటుంబం అన్నాక సమస్యలు ఉంటాయి ఏదైనా ఉంటే ఇంట్లో కొట్లాడాలి

కవిత కుటుంబంతో బంధం తెంచుకుంటున్నానని రాజకీయ శక్తిగా మారి తిరిగి వస్తానని ప్రకటించిన సందర్భంలో కేటీఆర్ వ్యాఖ్యలు వైరల్ అయ్యాయి. జనగామ పట్టణంలోని భ్రమరాంబ కన్వెన్షన్ హాల్‌లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యుల అభినందన సభలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రేవంత్ రెడ్డికి తెలంగాణ భూగోళంపై కానీ, నదులపై కానీ కనీస అవగాహన లేదని ఎద్దేవా చేశారు. గోదావరి ఎక్కడుందో తెలియని వ్యక్తి కేసీఆర్ గారికి పాఠాలు చెబుతున్నారని, అసలు సంబంధం లేని ఃభాక్రా నంగల్ః ప్రాజెక్టు తెలంగాణలో ఉందని చెప్పడం ఆయన అజ్ఞానానికి నిదర్శనమని మండిపడ్డారు. cపాలన అంటే మూటలు మోయడం కాదు, ప్రజల కష్టాలు తీర్చడంc అని వ్యాఖ్యానిస్తూ, రేవంత్ రెడ్డికి తెలివి తక్కువ మాటలు తప్ప అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని కేటీఆర్ ఆరోపించారు. వరంగల్ రైతు డిక్లరేషన్‌లో రాహుల్ గాంధీ చెప్పిన రూ.15,000 రైతుబంధు, రూ.500 బోనస్, కౌలు రైతులకు సాయం వంటివి కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని విమర్శించారు. నాడు నిరుద్యోగులను రెచ్చగొట్టి ఓట్లు వేయించుకున్న రాహుల్ గాంధీ, ఇప్పుడు ఉద్యోగాల ఊసే ఎత్తడం లేదని మండిపడ్డారు. ఆడబిడ్డలకు నెలకు రూ.2,500 ఇస్తామని చెప్పి మోసం చేశారని, తులం బంగారం దేవుడెరుగు.. కనీసం బతుకమ్మ చీరలు కూడా పెట్టలేని దౌర్భాగ్య స్థితిలో ఈ ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనలో మహిళలు పుస్తెల తాడు తాకట్టు పెట్టే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణను సాధించిన మొనగాడు కేసీఆర్ అని, ఆయన చెప్పు ధూళికి కూడా రేవంత్ రెడ్డి సరిపోడని కేటీఆర్ ఘాటుగా వ్యాఖ్యానించారు. తన చదువుపై రేవంత్ రెడ్డి ఎందుకు ఏడుస్తున్నారో అర్థం కావడం లేదని, తల్లిదండ్రులు చదువుకోమని పంపిస్తే రేవంత్ రెడ్డి లంగా పనులు చేస్తూ పెయింటింగులు వేసుకున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ ఒక ప్రెస్ మీట్ పెడితేనే రేవంత్ రెడ్డి ఆగమాగం అవుతున్నారని, ఒకవేళ కేసీఆర్ అసెంబ్లీకి వస్తే రేవంత్ రెడ్డి గుండె ఆగి చనిపోతారేమోనని వ్యంగ్యంగా అన్నారు. తన సొంత సెక్యూరిటీ సిబ్బందిని ప్రజల ముందే కొడుతున్న రేవంత్ తీరును చూస్తుంటే ఆయనకు పిచ్చి పట్టినట్లు ఉందని, ఆయన్ని కట్టివేయాలని రేవంత్ భార్య గీతకు సూచించామని సంచలన వ్యాఖ్యలు చేశారు.ప్రభుత్వ వేధింపులను, బెదిరింపులను తట్టుకొని నిలబడి సర్పంచులుగా గెలిచిన బీఆర్ఎస్ కార్యకర్తలకు కేటీఆర్ అభినందనలు తెలిపారు. cజనగామ ర్యాలీ చూస్తుంటే కేసీఆర్ గారు మళ్ళీ ముఖ్యమంత్రి అయ్యారనిపిస్తోందిc అని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు మళ్ళీ గులాబీ జెండా వైపు చూస్తున్నారని, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కూడా ఇదే ఉత్సాహంతో పనిచేసి సత్తా చాటాలని పిలుపునిచ్చారు. పదవుల కోసం పార్టీ మారిన కడియం శ్రీహరి వంటి వారిని ప్రజలే బుద్ధి చెబుతారని, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య వంటి వీరులు పుట్టిన ఈ గడ్డపై అన్యాయానికి వ్యతిరేకంగా పోరాటం సాగిస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు.

# కోనసీమలో ఓఎన్జీసీ గ్యాస్ బ్లోఔట్

ప్రాణ నష్టాన్ని నివారించడంలో కీలక పాత్ర పోషించాయి.

### సాంకేతిక పోరాటం- వాటర్ అంబరిల్లాతో మంటలకు చెక్

మంటలను అదుపు చేసేందుకు ఓఎన్‌జీసీ అధికారులు అత్యంత క్లిష్టమైన వాటర్ అంబరిల్లా సాంకేతికతను వినియోగించారు. మంటలు వ్యాపించకుండా నాలుగు వైపుల నుంచి నీటి గొడుగు ఆకారంలో విరజిమ్మడం ద్వారా ఉష్ణోగ్రతలను తగ్గించే ప్రయత్నం చేశారు.

ఈ ఆపరేషన్ కోసం అవసరమైన భారీ యంత్ర సామగ్రి, పైప్‌లైన్‌లను యుద్ధ ప్రాతిపదికన నరసాపురం నుంచి తరలించారు. అదనంగా మరో పైప్‌ను అమర్చి, మంటలను మరింత త్వరగా ఆర్పివేసే ప్రక్రియను ముమ్మరం చేశారు. ఢిల్లీ నుంచి వచ్చిన ప్రత్యేక నిపుణుల బృందం క్షేత్రస్థాయిలో ఉండి ఈ ఆపరేషన్‌ను పర్యవేక్షిస్తున్నారు.

### ముఖ్యమంత్రి సమీక్ష- బాధితులకు భరోసా

ఈ ప్రమాద తీవ్రతను గమనించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉన్నతాధికారులతో అత్యవసర సమీక్ష నిర్వహించారు. గ్యాస్ లీకేజీని అరికట్టేందుకు తీసుకుంటున్న చర్యలను హోంమంత్రి అనిత, సీఎస్ విజయానంద్ ఆయనకు వివరించారు. ప్రజల రక్షణే ప్రథమ కర్తవ్యంగా ఉండాలని, ఎప్పటికప్పుడు వాస్తవ పరిస్థితులను వివరిస్తూ వారిలో ధైర్యం నింపాలని సీఎం ఆదేశించారు. ప్రమాదం కారణంగా ఇళ్లు వదిలి వెళ్లిన వారు సమస్య పూర్తిగా తీరే వరకు ఇబ్బందులు పడకుండా చూడాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా మంటల వేడికి దెబ్బ తిన్న కొబ్బరి తోటలకు పరిహారం అందించాలని ఆయన ఆదేశించారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాతీయ, అంతర్జాతీయ ఏజెన్సీల సహకారం తీసుకోవాలని, ఓఎన్జీసీతో త్వరలోనే ఒక ఉన్నత స్థాయి సమావేశం నిర్వహిస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

### పునరావాస చర్యలు- క్షేత్రస్థాయి పరిస్థితి

ప్రమాదం జరిగిన వెంటనే సుమారు 500 కుటుంబాలను సురక్షిత ప్రాంతాల్లోకి పునరావాస కేంద్రాలకు తరలించారు. ఈ కేంద్రాల్లో బాధితులకు అవసరమైన ఆహారం, తాగు నీరు, వైద్య సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తోంది.

వృద్ధులు, గర్భిణులు, పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్టు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. పరిస్థితిని పర్యవేక్షిస్తున్న అమలాపురం ఎంపీ హరీష్ మాధుర్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రతి నిమిషం అప్‌డేట్స్ తీసుకొంటున్నారని వెల్లడించారు. సోమవారం రాత్రి భద్రతా కారణాల దృష్ట్యా గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో ప్రజలకు చీకటిలో భయం భయంగా గడిపారు.

### ఓఎన్‌జీసీపై స్థానికుల ఆగ్రహం

మంటలు తగ్గుతున్నప్పటికీ ఓఎన్‌జీసీ వ్యవహార శైలిపై స్థానిక ప్రజాప్రతినిధులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ మాట్లాడుతూ సహజ వాయువు వెలికి తీసేందుకు ఎలాంటి అభ్యంతరం లేదని కానీ ప్రమాదం జరిగినప్పుడు స్థానికులకు కనీసం సమాచారం ఇవ్వకపోవడం ఓఎన్‌జీసీ వైఫల్యమేనని విమర్శించారు. ఓఎన్‌జీసీ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ స్థాయి ప్రమాదం జరిగిందని ఆరోపించారు.

### రైతులకు అపార నష్టం

ఈ బ్లోఔట్ కారణంగా ఇరుసుమండ గ్రామంలోని వందల కొబ్బరి చెట్లు దగ్ధమయ్యాయి. అలాగే సాగుకు సిద్ధంగా ఉన్న వరి పొలాల్లోని నీరు మంటల వేడికి ఇంకిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. పచ్చని కోనసీమలో ఈ నిప్పుల సెగ ఆర్థికంగా కూడా పెద్ద దెబ్బేనని చెప్పవచ్చు.

# ఆ అక్రమ నిర్మాణాలను తొలగించండి

250 ఏళ్ల పాటు కాకతీయుల రాజధానిగా ఎంతో కీర్తి ప్రతిష్టలు సంపాదించుకుని, సాంస్కృతిక వైభవంతో అలరారిన వరంగల్ పట్టణం, తెలంగాణ వారసత్వ సంపదకు నిలయంగా విరాజిల్లుతోందని కిషన్‌రెడ్డి తెలిపారు. ప్రతిరోజూ వేలాదిమంది పర్యాటకులు ఈ కోటను సందర్శించి ఇక్కడ ఉన్న శిల్ప సంపద, నిర్మాణ నైపుణ్యం, వందలాది ఆలయాలు, వాటి నేపథ్యం, కోట ప్రాధాన్యం గురించి తెలుసుకుంటారని కిషన్‌రెడ్డి గుర్తు చేశారు. పర్యాటకులను మరింతగా ఆకర్షించేందుకు కేంద్ర ప్రభుత్వం ఇటీవలే సౌండ్, ఇల్యూమినేషన్ లైటింగ్ వ్యవస్థను కూడా ఏర్పాటు చేసిందన్నారు. ఏఎస్ఐ పర్యవేక్షణలో ఉన్న వరంగల్ కోట పరిరక్షణకు, నిర్మాణాల పునరుద్ధరణకు కేంద్ర ప్రభుత్వం నిరంతరం చర్యలు తీసుకుంటోందని కిషన్‌రెడ్డి లేఖలో చెప్పుకొచ్చారు.ఎంతో చారిత్రక నేపథ్యం కలిగిన ఈ వరంగల్ కోటకు చుట్టూ ఉన్న 7 ప్రాకారాలలో ప్రస్తుతం 3 ప్రాకారాలు మాత్రమే మిగిలున్నాయని తెలిపారు. ఈ 3 ప్రాకారాలతో పాటు ఇతర ప్రాకారాలను కొంతమంది స్థానికులు ఆక్రమించి కోట భూములలో అనేక అక్రమ కట్టడాలు నిర్మించారని కిషన్‌రెడ్డి ఆరోపించారు. వరంగల్ కోట ఏఎస్ఐ అధీనంలో ఉన్న ఒక స్మారక ప్రదేశమని, దీనికి సంబంధించిన భూములను ఆక్రమించడం, అందులో అక్రమంగా నిర్మాణాలను నిర్మించడం చట్టరీత్యా నేరమని తెలిపారు. ఆక్రమించిన భూములను ఖాళీ చేయాలని కోరుతూ ఏఎస్ఐ అధికారులు ఆక్రమణదారులకు పలుమార్లు నోటీసులు ఇచ్చారని కిషన్‌రెడ్డి గుర్తు చేశారు. ఇదే విషయాన్ని తెలియజేస్తూ తాను వరంగల్ జిల్లా కలెక్టర్‌కి పలుమార్లు లేఖలు రాసినప్పటికీ అక్రమ నిర్మాణాల విషయంలో ఎటువంటి చర్యలు చేపట్టలేదన్నారు. పైగా రెవెన్యూ రికార్డులలో కోట భూములను భారత పురావస్తుశాఖకు చెందినవి అని కాకుండా ప్రభుత్వం అని పేర్కొన్నారని కిషన్‌రెడ్డి తెలిపారు. దీనితో ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవడంలో భారత పురావస్తుశాఖకు అడ్డంకులు ఎదురవుతున్నాయని చెప్పుకొచ్చారు.వరంగల్ కోటకు చుట్టూ మట్టి గోడ, రాతి గోడ ఉన్నాయని. అయితే కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు కొత్త నిర్మాణాలను చేపట్టడానికి వీలుగా ఇటీవల మట్టి గోడలోని కొంత భాగాన్ని ఆక్రమించారని తెలిపారు. వారసత్వ ప్రదేశాలను ధ్వంసం చేసి, వరంగల్ కోట భూముల్లో చట్టవిరుద్ధంగా చేపట్టిన నిర్మాణాలను గుర్తించడంలో తగిన సహకారాన్ని అందించి, పురావస్తు శాఖ చట్టం ప్రకారం ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని ఏఎస్ఐ అధికారులు తనకు సూచించారని కిషన్‌రెడ్డి లేఖలో పేర్కొన్నారు. కాబట్టి, సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని, వరంగల్ కోట పరిసర ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలను గుర్తించి, వాటిని తొలగించాలని, ఆక్రమణకు గురైన కోట భూములను ఆక్రమణదారుల నుంచి విడిపించి తిరిగి ఏఎస్ఐ కి స్వాధీనం చేయాలని కిషన్‌రెడ్డి కోరారు. ఆక్రమణదారుల మీద కఠిన చర్యలు తీసుకోని, వరంగల్ కోట భూములను ఏఎస్ఐ కి చెందినవిగా గుర్తించి రెవెన్యూ రికార్డులను సరిదిద్ది భూ ఆక్రమణ సమస్య పరిష్కరించాలన్నారు. వరంగల్ వారసత్వ సంపద పరిరక్షణలో ఏఎస్ఐ కి అవసరమైన సంపూర్ణ సహకారాన్ని అందించాలని కేంద్ర ప్రభుత్వం తరఫున తాను తెలంగాణ ప్రభుత్వాన్ని కోరుతున్నానని కిషన్‌రెడ్డి లేఖలో వెల్లడించారు.

# తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్ కాదు.. దిక్సూచీ

రీజియన్ కింద వ్యవసాయాన్ని అధిక విలువ కలిగిన బయో–ఎకానమీగా అభివృద్ధి చేస్తామని వివరించారు. భవనాలు దేశాలను నిర్మించవని, కేవలం ప్రజలు మాత్రమే నిర్మిస్తారని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. యువతలో నైపుణ్యాలను పెంపొందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా జర్మన్ మోడల్ అప్రెంటిస్‌షిప్‌ను అమలు చేస్తున్నట్లు తెలిపారు. కేవలం డిగ్రీలకే పరిమితం కాకుండా, విద్యార్థులు నేరుగా పరిశ్రమల్లో పని చేస్తూ అనుభవం గడించేలా డిగ్రీ టు కాంపిటెన్సీ కి ప్రాధాన్యత ఇస్తామన్నారు. అలాగే, ఆరోగ్యవంతమైన శ్రామిక శక్తిని నిర్మించేందుకు వైద్య రంగంపై పెట్టే వ్యయాన్ని జీఎస్‌డీపీలో 8 శాతానికి పెంచనున్నట్లు వెల్లడించారు.ఈ విజన్ డాక్యుమెంట్ యొక్క ప్రధాన లక్ష్యం కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మార్చడమేనని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. స్వయం సహాయక బృందాలను కేవలం రుణాలు తీసుకునే సంఘాలుగా కాకుండా, కార్పొరేట్ సంస్థలుగా తీర్చిదిద్దుతామని చెప్పారు. వారి చెల్లింపుల చరిత్రను డిజిటలైజ్ చేసి, మారుమూల గ్రామంలోని మహిళకు కూడా బంజారాహిల్స్ వ్యాపారవేత్త తరహాలో మూలధనం అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సబ్సిడీల ద్వారా కాకుండా, పారిశ్రామిక వేత్తలుగా మార్చడం ద్వారా మహిళా సాధికారత సాధిస్తామని భరోసా ఇచ్చారు. 2014లో సోనియా గాంధీ మార్గదర్శకత్వంలో రాజకీయ తెలంగాణ కలను సాకారం చేసుకున్నామని, ఇప్పుడు 2024లో సంపన్న తెలంగాణ నిర్మాణం కోసం సరికొత్త ఒప్పందంపై సంతకం చేద్దామని సభ్యులకు పిలుపునిచ్చారు. ఇది ఒక సజీవ వేదిక అని, ప్రతిపక్ష సభ్యులు కూడా దీనిపై నిర్మాణాత్మక సూచనలు, సలహాలు అందించాలని కోరారు. రాష్ట్రంలోని ప్రతి రైతు, దళితుడు, గిరిజనుడు , మహిళను అభివృద్ధి బాట పట్టించడమే ఈ తెలంగాణ రైజింగ్ 2047 అంతిమ ధ్యేయమని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు.

# హైదరాబాద్‌కు నిరంతరాయంగా నీరు

ఉదాహరణకు, ఎల్బీ నగర్ జోన్‌లోని కొన్ని ప్రాంతాలు అక్కంపల్లి రిజర్వాయర్‌పైనే ఆధారపడటంతో 3 నుంచి 4 రోజులకు ఒకసారి మాత్రమే నీటిని పొందుతున్నాయి. ఈ సమస్యలను అధిగమించి, నగరాన్ని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దేందుకు ఈ రింగ్ మెయిన్ వ్యవస్థను ప్రతిపాదించారు. కోటిన్నర జనాభాకు చేరువవుతున్న నగరానికి ఈ ప్రాజెక్ట్ అత్యంత కీలకం కానుంది.

### ప్రాజెక్ట్ స్వరూపం ఇదే

ఈ ప్రాజెక్టులో భాగంగా ఓఆర్ఆర్ చుట్టూ 140 కిలోమీటర్ల పొడవునా ప్రధాన పైప్‌లైన్ (రింగ్ మెయిన్) నిర్మిస్తారు. దీనికి అనుబంధంగా, ఓఆర్ఆర్‌కు సమీపంలోని అంతర్గత ప్రాంతాలకు నీటిని చేరవేసేందుకు 98 కిలోమీటర్ల పొడవైన రేడియల్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేస్తారు. ఈ వ్యవస్థ ద్వారా నగరానికి నీటిని సరఫరా చేస్తున్న ఐదు ప్రధాన వనరులైన గోదావరి, కృష్ణా, మంజీరా, ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌లను పరస్పరం అనుసంధానిస్తారు. cఈ అనుసంధానం వల్ల నగరంలోని ఏ ప్రాంతమూ కేవలం ఒకే నీటి వనరుపై ఆధారపడాల్సిన అవసరం ఉండదు. ఒక మార్గంలో సరఫరాకు అంతరాయం కలిగితే, తక్షణమే మరో మార్గం నుంచి నీటిని మళ్లించి సరఫరాను స్థిరీకరించవచ్చు. ఇది మొత్తం సరఫరా వ్యవస్థకు భరోసా ఇస్తుందిc అని జలమండలికి చెందిన ఒక సీనియర్ అధికారి వివరించారు. ఇదే సమయంలో, మంజీరా, ఉస్మాన్‌సాగర్ సరఫరా నెట్‌వర్క్‌ల ఆధునికీకరణకు రూ.1,000 కోట్లతో పనులు చేపడుతున్నామని, దీనివల్ల నీటి నష్టాలను తగ్గించి, నాణ్యతను పెంచవచ్చని ఆయన తెలిపారు.ఈ డీపీఆర్‌కు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆమోదం లభించిన వెంటనే తదుపరి ప్రక్రియ ప్రారంభమవుతుంది. గోదావరి ఫేజ్–×× ప్రాజెక్టు అందుబాటులోకి వచ్చే 2027 నాటికి ఈ రింగ్ మెయిన్ ప్రాజెక్టును కూడా పూర్తి చేయాలని జలమండలి లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే హైదరాబాద్ నీటి సరఫరా వ్యవస్థలో ఇదొక విప్లవాత్మక మార్పు అవుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# తెలంగాణలో జిల్లాల పునర్వ్యవస్థీకరణ

డివిజన్లను ఏర్పాటు చేయడం ద్వారా పాలనా యంత్రాంగాన్ని బలోపేతం చేస్తామన్నారు.

### అందరితో చర్చించిన తర్వాతే మార్పులు

ఈ పునర్ వ్యవస్థీకరణ ప్రక్రియ అంతా పారదర్శకంగా జరుగుతుందని, ఎవరిపై కూడా ఏకపక్ష నిర్ణయాలు రుద్దబోమని పొంగులేటి హామీ ఇచ్చారు. అధికారుల నుంచి వచ్చిన క్షేత్రస్థాయి నివేదికలను పరిశీలించిన అనంతరం, వాటన్నింటినీ అసెంబ్లీలో చర్చకు పెడతామని తెలిపారు. అన్ని పార్టీల ప్రజాప్రతినిధుల సలహాలు, సూచనలను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే తుది నోటిఫికేషన్ విడుదల చేస్తామని స్పష్టం చేశారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగానే ఈ నిర్ణయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా అవసరమైన చోట కొత్త మండలాలు, రెవెన్యూ డివిజన్లను కూడా ఏర్పాటు చేస్తామని, ఇప్పటికే కొన్ని డివిజన్లకు సంబంధించి ప్రాథమిక నోటిఫికేషన్లు ఇచ్చామని తెలిపారు.

### లక్కీ నెంబర్స్ కాదు.. శాస్త్రీయంగా విభజన

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం కేవలం అంకెలకు ప్రాధాన్యత ఇవ్వకుండా, క్షేత్రస్థాయిలో సామాన్యుడికి పాలన అందేలా చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు. ఇప్పటికే కొన్ని రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుపై ప్రాథమిక కసరత్తు పూర్తయిందని, త్వరలోనే పూర్తిస్థాయిలో రాష్ట్రవ్యాప్త మార్పులు అమల్లోకి వస్తాయని ఆయన సభకు వివరించారు. ఈ నిర్ణయం వల్ల భవిష్యత్తులో తెలంగాణలో పాలనాపరమైన చిక్కులు తొలిగిపోయి, అభివృద్ధి వేగవంతం అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

# మన శంకర ప్రసాద్ గారు సినిమా టికెట్ల వేలం

**నరసాపురం** పశ్చిమగోదావరి జిల్లా నరసాపురంలో చిరంజీవి సినిమా మన శంకర్ వరప్రసాద్ గారు సినిమా ప్రీమియం షో మొదటి టికెట్ వేలంపాట నరసాపురం అన్నపూర్ణ థియేటర్లో చిరంజీవి అభిమానుల మధ్య నరసాపురం పట్టణానికి చెందిన చాగంటి గణేష్ లక్షా 2000 రూపాయలకు వేలం పాటలో టికెట్ దక్కించుకున్నారు. టికెట్ తగ్గించుకున్న చాగంటి గణేష్ కు నరసాపురం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్. మాజీ మంత్రి. కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు. డిసిఎంఎస్ చైర్మన్ చాగంటి చిన్న అభినందించారు అనంతరం భారీ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన శంకర వరప్రసాద్ గారు సినిమా మొదటి టికెట్ నరసాపురంలో చాగంటి గణేష్ కొనుగోలు చేయడం అభినందనీయమని అదే విధంగా సంక్రాంతి పండగకు ఈ సినిమా అఖండ విజయం సాధించాలని అన్నారు.

## పలు కీలక ప్రజాసమస్యలపై రేవంత్ రెడ్డికి వినతిపత్రం

**- సమస్యలపై దృష్టి పెట్టాలని విజ్ఞప్తి**



**నిజామాబాద్(ప్రశ్న న్యూస్)** నియోజకవర్గ అభివృద్ధి , పెండింగ్‌లో ఉన్న పలు కీలక ప్రజాసమస్యలపై అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా నియోజకవర్గానికి సంబంధించిన ముఖ్యమైన అంశాలపై వినతిపత్రం సమర్పించి తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణానికి అర్బన్ నియోజకవర్గంలో 20ఉ25 ఎకరాల స్థలం లభించడం కష్టంగా ఉన్న నేపథ్యంలో 10ఉ12 ఎకరాల్లోనే ఏర్పాటు చేసే వెసులుబాటును పరిశీలించాలని కోరారు.అమృత్ పథకం కింద కొనసాగుతున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్ వర్క్స్ పనులు నత్తనడకన సాగుతున్నాయని, వాటిని వేగవంతం చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.నిజామాబాద్‌ను సాంస్కృతిక కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో నిర్మాణంలో ఉన్న కళాభవన్‌కు అదనంగా రూ.66 కోట్ల నిధులు విడుదల చేయాలని కోరారు. అలాగే, బస్టాండ్ ఆధునీకరణకు మంజూరైన నిధులను వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.గత రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సీడీపీ నిధులను తక్షణమే విడుదల చేసి నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు.నియోజకవర్గంలోని ప్రభుత్వ ఆసుపత్రికి రోజూ సుమారు 2,000 కు పైగా అవుట్ పేషెంట్లు వస్తుండగా, సిబ్బంది కొరత వల్ల రోగులు ఇబ్బంది పడుతున్నారని, ఆసుపత్రి అభివృద్ధికి చర్యలు తీసుకొని అన్ని ఖాళీలను భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు.గతంలో మంజూరైన నిజామాబాద్ మాస్టర్ ప్లాన్‌ను అమలు చేయాలని, అలాగే 2015లో దరఖాస్తు చేసుకున్న ఇండ్లు లేని నిరుపేదలకు పెండింగ్ ఇళ్లను వెంటనే పంపిణీ చేయాలని, ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో జాప్యం లేకుండా చూడాలని కోరడం జరిగింది.ఈ అంశాలన్నింటిని సానుకూలంగా పరిశీలిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని తెలిపారు.

## ఎన్‌సీఆర్‌సీ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ గా ఉదయ్ శ్రవణ్




**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ (ఎన్‌సీఆర్‌సీ) తెలంగాణ రాష్ట్ర ఛైర్మన్‌గా ఉదయ్ శ్రవణ్ నియామకమయ్యారు.ఎన్‌సీఆర్‌సీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఎంవీఎల్ నాగేశ్వరరావు మంగళవారం ఉదయ్ శ్రవణ్ కు నియామక పత్రాన్ని అధికారికంగా అందజేశారు.ఈ సందర్భంగా ఉదయ్ శ్రవణ్ మాట్లాడుతూ, జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ తెలంగాణ రాష్ట్ర ఛైర్మన్‌గా తనను నియమించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తనకు అప్పగించిన బాధ్యతలను పూర్తి నిబద్ధతతో, మనస్సాక్షిగా నిర్వహిస్తానని తెలిపారు. తనపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఎంవీఎల్ నాగేశ్వరరావుకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.కాగా, ఎన్‌సీఆర్‌సీ తెలంగాణ రాష్ట్ర ఛైర్మన్‌గా నియమితులైన ఉదయ్ శ్రవణ్ పలువురు అభినందనలు తెలుపుతూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ వైస్ చైర్మన్ మల్లేశ్వరరావు, సౌత్ ఇండియా చైర్మన్ రమేష్ రాథోడ్, తెలంగాణ రాష్ట్ర చాయ్ పర్సన్ సంధ్య తదితరులు పాల్గొన్నారు �District

## సింగన్నగూడ జెడ్పి పాఠశాల వరకు
# బస్సు సౌకర్యం కల్పించాలి



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** సింగన్నగూడ జిల్లా పరిషత్ పాఠశాల వరకు నూతన బస్సు సౌకర్యం కల్పించాలని మేడ్చల్ డిపో మేనేజర్ ప్రమీల కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా లికొక్కొండ గ్రామ 1వ వార్డు సభ్యుడు గోదా అరుణ్ యాదవ్ మాట్లాడుతూ బస్వాపూర్ గ్రామం నుండి అనేక మంది విద్యార్థిని,విద్యార్థులు సింగన్నగూడ జిల్లా పరిషత్ పాఠశాల నందు చదవడానికి వస్తుంటారని తెలిపారు.అయితే విద్యార్థులు పాఠశాలకు చేరుకోవటానికి సరైన రవాణా సౌకర్యం లేకపోవటం వల్ల అనేక మంది విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కోవల్సి వస్తుందన్నా రు అందులోనూ అమ్మాయిలు, అబ్బాయిలు 2కిలోమీటర్లు కాలినడకన పాఠశాలకు రావటం బాధాకరమ ని, కావున విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వారికి బస్సు రవాణా సౌకర్యం కల్పించగలరని డిపో మేనేజర్ ను కోరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో 9వ వార్డు సభ్యుడు భద్రి భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 16న ఎస్వీ గోశాలలో
# 'గోపూజ మహోత్సవం'

తిరుపతి శ్రీ వేంకటేశ్వర గోసంరక్షణశాలలో జనవరి 16వ తేదీ కనుమ పండుగ సందర్భంగా గోపూజ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా ఉదయం 5 గం.ల నుండి 10.30 గం.ల వరకు శ్రీ వేణుగోపాల స్వామి వారికి అభిషేకం, పూజ, హారతి కార్యక్రమం జరుగనుంది. ఉదయం 10.30 గం.ల నుండి 11.15 గం.ల వరకు గోపూజ, కటమ, అశ్వ, వృషభ, గజ పూజ జరుగనుంది. తదుపరి 11.15 గం.లకు దాస సాహిత్య ప్రాజెక్టు కళాకారులతో భజన, కోలాటాలు, అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులతో సంకీర్తన కార్యక్రమాలు నిర్వహిస్తారు. మధ్యాహ్నం 12 గంటల నుండి శ్రీవేణుగోపాలస్వామివారి దర్శనం, ప్రసాదం పంపిణీ చేస్తారు.గోపూజ మహోత్సవం రోజున గోవులకు బెల్లం, బియ్యం, గ్రాసం భక్తులు స్వయంగా తినిపించే అవకాశాన్ని టీటీడీ కల్పిస్తోంది. ఈ సదవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకుని గోమాత, స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరడమైనది.

# వైట్ కాలర్ నేరాలపై దృష్టి

**- పోలీస్ అధికారులతో నేరాల నియంత్రణ కోసం సమీక్ష - సీ.ఎం.ఆర్ కేసులలో దర్యాప్తు వేగవంతం**
**- వైట్ కాలర్ నేరాలపై ప్రజలలో అవగాహన కార్యక్రమం - రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి ప్రజలలో రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన**

**నిజామాబాద్(ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిజామాబాదు , ఆర్మూర్ , బోధన్ డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతి పై నిజామాబాదు పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, సమగ్ర సమీక్ష సమావేశం చేపట్టారు. ఈ సమావేశంలో అన్ని డివిజన్ల ఏసీపీలు , సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూదసీ.ఎం.ఆర్ కేసుల్లో దర్యాప్తును వేగవంతం చేయాలని సాక్ష్యల సేకరణలో నిర్లక్ష్యం లేకుండా చూడాలని కోర్టుల్లో కేసుల ప్రాసిక్యూషన్ బలోపేతం చేయాలని ఆదేశించారు. ప్రత్యేకంగా ఎక్కువకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను ప్రాధాన్యతగా తీసుకుని త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. కేసుల పురోగతిని తరచూ సమీక్షస్తూ బాధ్యతాయుతంగా పనిచేయాలని అధికారులకు స్పష్టం చేశారు.నిజామాబాదు లో పెరుగుతున్న వైట్ కాలర్ నేరాలపై ప్రధానంగా సైబర్ మోసాలు, బ్యాంకింగ్ ఫ్రాడ్‌లు, ఆర్థిక నేరాలు, నకిలీ పత్రాల తయారీ వంటి అంశాలపై చర్చించి, కేసుల నమోదు, దర్యాప్తు పురోగతి, నేరాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు. ప్రత్యేక బృందాల ఏర్పాటు చేయాలని , సాంకేతిక పరిజ్ఞానం వినియోగించాలని , ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. బాధితులకు త్వరిత న్యాయం అందేలా చూడాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలలో బ్లాక్ స్పాట్లను గుర్తించి , సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. హైవే రోడ్డులను కలుపుతూ ఉండేటటువంటి లింకు రోడ్లకు స్పీడ్ బ్రేకర్లు వేయించడం , రోడ్డుకు అడ్డుగా ఉన్న పొదలను తొలగించే విధముగా చూడాలని అన్నారు. రోడ్డు ఇంజనీరింగ్ లోపాలు ఉన్నట్లయితే నేషనల్ హైవే , స్టేట్ హైవే అథరిటీ ఇతర సంబంధిత అధికారులతో సమన్వయంతో ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు. అలాగే రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి రోజు మీ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్లు నిర్వహించాలని , ఓవర్ స్పీడ్ , త్రిబుల్ డ్రైవింగ్ , మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలలో రోడ్డు భద్రత నిబంధనల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్ ) జి.



బస్వా రెడ్డి, నిజామాబాద్ ఏసిపి రాజ వెంకటరెడ్డి , బోధన్ ఏసిపి శ్రీనివాస్ , ట్రాఫిక్ ఏసిపి మస్తాన్ అలీ, సైబర్ క్రైమ్ ఏసిపి వై.వెంకటేశ్వరరావు , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం, సిసిఆర్బి సిఐ రమేష్ మరియు సిఐలు , ఎస్సైలు, ఐటి కోర్ స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ అడుగు రైతు సంతోషం కోసమే

**51 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం**
**రైతులకు 24 గంటల్లోనే ధాన్యం చెల్లింపులు:**
**మంత్రి నాదేండ్ల మనోహర్**

విజయనగరం( ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో ఈ ఏడాది రికార్డు స్థాయిలో సుమారు 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి లక్ష్యంగా నిర్ణయించుకున్నామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. రైతుకు ఎటువంటి కష్టం రాకుండా వెన్నంటే ఉండి ఆదుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. ప్రతి అడుగు రైతు సంతోషం కోసం, సంక్షేమం కోసమేనని ఆయన పేర్కొన్నారు. మంత్రి నాదేండ్ల మనోహర్ విజయనగరం జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. ఇందులో భాగంగా బొండపల్లి మండలం రాచకిండాం గ్రామంలో పర్యటించిన మంత్రి, నేరుగా రైతుల కల్లాల వద్దకు వెళ్లి వారితో మమేకమయ్యారు. క్షేత్రస్థాయిలో ధాన్యం నిల్వలను, నాణ్యతను స్వయంగా పరిశీలించిన ఆయన, కొనుగోలు ప్రక్రియపై రైతులతో సుదీర్ఘంగా చర్చించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులు బండారు కృష్ణమూర్తి, గులిపిల్లి వెంకటరమణ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియలో తమకు ఎటువంటి సమస్యా లేదని, డబ్బులు 24 గంటలలోపే జమ అవుతున్నాయని చెప్పారు. అనంతరం అక్కడ నిర్వహించిన రైతుల సమావేశంలో మంత్రి మనోహర్ మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని, అన్నదాతల వెన్నంటే ఉంటూ వారికి ఎటువంటి కష్టం రానివ్వబోమని స్పష్టం చేశారు. గతంలో ధాన్యం డబ్బుల కోసం రైతులు నెలల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉండేదని, కానీ ఇప్పుడు తమ ప్రభుత్వం ధాన్యం సేకరించిన 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి నగదు జమ చేస్తోందని వెల్లడించారు. ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా రికార్డు స్థాయిలో 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాలని ప్రభుత్వం భారీ లక్ష్యాన్ని నిర్దేశించుకుందని ఆయన ప్రకటించారు. ప్రతి గింజనూ మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ చర్యలు తీసుకున్నామని మంత్రి వివరించారు. ఈ నెల 10వ తేదీలోగా రైతుల ఖాతాల్లో డబ్బులు వేసి, గ్రామాల్లో పండుగ వాతావరణాన్ని కల్పిస్తామనీ చెప్పారు. గతేడాది 31 లక్షల టన్నుల ధాన్యాన్ని ఎకరించగా, ఈ ఏడాది 51 లక్షలు ఎకరించి కొత్త రికార్డును సృష్టిస్తామని పేర్కొన్నారు. 97.6 శాతం మందికి 24 గంటల్లోపే డబ్బులు జమ అయ్యాయని చెప్పారు. గత ప్రభుత్వం కేవలం 29 లక్షల టన్నుల ధాన్యం మాత్రమే ఎకరించిందని, అలాగే చివరి ఏడాది రైతులకు రూ.1674 కోట్లు, మిల్లర్లకు సుమారు రూ.1100 కోట్లు బకాయిలు ఉంచేసిందని చెప్పారు. రైతులు పండించిన సన్నరకం బియ్యాన్ని సేకరించి సుమారు 36000 పాఠశాలలకు, 4వేల హాస్టళ్లకు మధ్యాహ్నభోజనం కోసం సరఫరా చేస్తున్నామని చెప్పారు. బియ్యం బస్తాలపై వాటిని పండించిన రైతు పేరును కూడా రాస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో సుమారు 60 శాతం మందికి వ్యవసాయం ద్వారానే ఉపాధి లభిస్తోందని, రైతు కుటుంబాల ఆదాయాన్ని పెంచడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. సమాజ ఆకలిని తీర్చే రైతుకు నమ్మకం, భద్రత కల్పించి, భరోసానివ్వడానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని మంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో నెల్లిమర్ల ఎంఎల్ఏ లోకం నాగమాధవి, సివిల్ సప్లయిస్ డిఎం బొడ్డేపలి



శాంతి, ఆర్‌డిఓ డి.కీర్తి, తాహసీల్దార్ రాజేశ్వర్రావు, ఎంపిడిఓ గిరిబాల డిప్యూటీ ఎంపిడిఓ జనార్ధనరావు, ఇతర అధికారులతో పాటు కూటమి నాయకులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు

# విద్యతోనే సంచార జాతుల అభ్యున్నతి

**- సామాజిక సమరత వేదిక రాష్ట్ర కన్వీనర్ : అప్పాల ప్రసాద్**
**- వేములవాడ లో సంచార జాతుల సమ్మేళనం**
**- సమస్యలపై గళం విప్పిన 12 జాతుల కుటుంబాలు**
**- సంచార జాతుల సమస్యలపై చర్చ - దుప్పట్లు పంపిణీ**



వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలోని పద్మావతి ఫంక్షన్ హాల్‌లో మంగళవారం ‹సామాజిక సమరత వేదిక‹ ఆధ్వర్యంలో "సంచార జాతుల సమ్మేళనం" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సమ్మేళనంలో 12 సంచార జాతులకు చెందిన సుమారు 200 కుటుంబాల సభ్యులు పాల్గొని, తమ కులాలు ఎదుర్కొంటున్న సమస్యలు, మౌలిక సదుపాయాల కొరతను ప్రతినిధుల దృష్టికి తీసుకొచ్చారు.కార్యక్రమంలో భాగంగా "చిందోళ్ళు" సామాజిక వర్గానికి చెందిన ప్రముఖ యక్షగాన కళాకారుడు గజ్జెల జంపయ్య తమ కుల సంస్కృతి, సంప్రదాయాలు, ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. ఆయన పద్యాల ఆలాపనతో సభికులను ఆకట్టుకున్నారు.శీతాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని సంచార జాతుల కుటుంబాలకు చలి తీవ్రతను తగ్గించేందుకు దుప్పట్లు (రగ్గులు) ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సామాజిక



సమరత వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్ మాట్లాడుతూ, విద్యావంతులైతేనే సంచార జాతుల కుటుంబాల్లో సరైన జీవన విధానం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. అక్షరాస్యతతోనే విజ్ఞానం, సనాతన ధర్మంపై అవగాహన పెరుగుతుందని, యాచకవృత్తి నివారణ కూడా సాధ్యమవుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సామాజిక సమరత వేదిక ప్రతినిధులు డాక్టర్ సురేందర్ బాబు, కొల్లూరి రామారావు, నర్సింహులు, అలాగే భాజపా ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్, జిల్లా అధ్యక్షులు సంటి మహేష్, రాష్ట్ర నాయకులు గోపు బాలరాజు, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. 12 సంచార జాతుల కుటుంబాలకు చెందిన సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆదిలాబాద్ బంద్‌కు బీఆర్ఎస్ పిలుపు

**- ధర్నా చేస్తున్న మాజీ మంత్రి జోగు రామన్న అరెస్ట్**

**అదిలాబాద్,** అదిలాబాద్ జిల్లాలో రైతులు పండించిన సోయాబీన్ పంటలను వెంటనే కొనుగోలు చేయాలనీ డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నేడు ఆదిలాబాద్ బంద్ పిలుపునిచ్చారు. బంద్ లో భాగంగా ఆదిలాబాద్ బస్ డిపో ఎదుట నాయకులు ఆందోళన నిర్వహించారు. బస్టాండ్ ముందు టైర్లు కాల్చి డిపో ఎదుట బైటాయించి నిరసన తెలిపారు. ఈ నిరసనలో మాజీ మంత్రి జోగు రామన్న బిఆర్ఎస్ పార్టీ నేతలు హాజరై నిరసన చేపట్టారు. రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బంద్ లో భాగంగా మాజీ మంత్రి జోగురామన్న ఆధ్వర్యంలో ఆర్టీసీ డిపో ఎదుట ఆందోళన ఉద్రిక్తతకు దారితీసింది. మాజీ మంత్రి జోగు రామన్నతో పాటు, బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ఆందోళన విరమించాలని కోరగా వినకపోవడంతో వారిని అరెస్టు చేశారు. ఈ క్రమంలో ఇరువురి మధ్య తోపులాట చోటుచేసుకుంది. మాజీ మంత్రిని అరెస్టు చేసి మావల పోలీస్ స్టేషన్ కు తరలించారు.జిల్లాలో సోయా రైతుల సమస్యల పరిష్కారం కోరుతూ మాజీ మంత్రి జోగు రామన్న పిలుపు మేరకు మంగళవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో బంద్ ప్రశాంతంగా కొనసాగుతోంది. ఆదిలాబాద్ పట్టణంలోని వ్యాపార, వాణిజ్య సముదాయాలు స్వచ్ఛందంగా మూతపడ్డాయి. అఖిలపక్ష రైతు సంఘాలు బంద్ కు మద్దతు ప్రకటించాయి. ఆర్టీసీ బస్సులు యథావిధిగా నడిచినప్పటికీ, ప్రయాణికుల రద్దీ తక్కువగా కనిపించింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భద్రత ఏర్పాటు చేశారు.

### అంగరంగ వైభవంగా
## అంగారక చతుర్థి వేడుకలు

**- గణనాథునికి ఘనంగా పూజలు**



**మంథని ( ప్రశ్న న్యూస్)** ప్రతి నెలలో పౌర్ణమితి తర్వాత వచ్చే చవితి తిథిని సంకష్టహర చతుర్థి గా పరిగణిస్తారు. ముఖ్యంగా మంగళవారం రోజున వచ్చిన చతుర్థి కి అంగారక చతుర్థిగా ఎంతో విశిష్టత కలిగి ఉంది. మంథని పట్టణంలోని శ్రీ విఘ్నేశ్వర ఆలయంలో అంగారక చతుర్థి వేడుకలు భక్తులు ఘనంగా నిర్వహించారు. ఉదయం 5 గంటల నుండి చంద్రోదయం సమయం వరకు భక్తులతో ఆలయం కిటకిటలాడింది. ఈ సందర్భంగా భక్తులు ఆలయాన్ని శోభాయ మానంగా అలంకరించారు.శ్రీ గణనాథుని పూజిస్తే అంతా శుభం జరుగుతుంది. అంగారక సంకష్టహర చతుర్థి సందర్భంగా మంగళవారం గణనాథుని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. దైనందిన జీవితంలో మానవులు ఎదుర్కొంటున్న సమస్యలన్నీ సంకష్టహర చతుర్థి దీక్షతో తొలగిపోతాయని శాస్త్రాల్లో చెప్పబడింది. కొత్తగా చతుర్థి దీక్ష తీసుకునేవారు అంగారక చతుర్థి రోజున దీక్ష తీసుకోవడం ఎంతో శ్రేయస్కారం. ప్రతి మనిషి తన జీవితంలో ఎదుర్కొంటున్న సమస్యలను అధికమించడానికి సంకష్టహర చతుర్థి రోజున ఉపవాస దీక్ష చేపట్టడం అనాదిగా పాటిస్తున్న నియమం. సంకష్టహర చతుర్థి రోజున శ్రీ విఘ్నేశ్వరుని పూజించి ఆలయంలో 21 ప్రదక్షణాలు చేసి మోదకులు ఉండ్రాళ్ళు నైవేద్యంగా సమర్పిస్తే అన్ని సంకటాలు తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. పుష్య మాసంలో వచ్చిన అంగారక చతుర్థి ఎంతో విశిష్టమైనది. మంథని పట్టణంలోని శ్రీ గణపతి దేవాలయంలో సిద్ధి, బుద్ధి సమేతంగా కొలువుతీరి ఉండడం ఎంత విశిష్టత కలిగినది. గణపతికి ఇష్టమైన వారం మంగళవారం అలాగే నవగ్రహాల్లోని కుజ గ్రహ దోషం పోవాలన్న మంగళవారం వచ్చే అంగారక చతుర్థి రోజున ఁఓం గం గం గణపతియై నమః ఁ అని స్మరిస్తూ విఘ్నేశ్వరున్ని దర్శించుకుంటే అన్ని సంకటాలు తొలగిపోతాయి. ఏడాదిలో ఒకసారి మంగళవారం వచ్చే చతుర్థి ని అంగారక అంటారు. ఈ రోజున రాత్రి 9.02 నిమిషములకు చంద్రోదయం అనంతరం స్వామివారికి పూజ చేసి భోజనం చేయడం ఎంతో శ్రేయస్కారం. ఈ రోజున ఉపవాస దీక్ష స్వీకరిస్తే జీవితంలో ఎదుర్కొంటున్న విఘ్నాలన్ని తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. దేవతలలో మొట్టమొదట పూజించబడే ఎంతో విశిష్టత కలిగిన శ్రీ విఘ్నేశ్వరున్ని పూజించడం వల్ల అన్ని కష్టాలు తొలగిపోయి అంతా శుభం జరుగుతుందనే విశ్వాసంతో సంకష్టహర చతుర్థి దీక్షను స్వీకరిస్తారు. ఈ రోజున విఘ్నేశ్వరునికి ఇష్టమైన గరిక ( దూర్వాలు ) సమర్పించడం అలాగే 21 ఉండ్రాళ్ళు నైవేద్యంగా సమర్పిస్తే విఘ్నేశ్వరునికి ప్రీతిపాత్రలవుతారు అని శాస్త్రాల్లో పేర్కొనబడింది. ఈ రోజున చంద్రోదయం అనంతరం భోజనం చేయడం ఈ దీక్షలో ప్రధానంగా చెప్పుకోవచ్చు. ఆలయ పూజారి పల్లి రాము భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల ఏర్పాట్లు చేశారు.

## స్వచ్ఛ సర్వేక్షణలో ఆరు మున్సిపాలిటీలు మెరుగైన ర్యాంకులు సాధించాలి

- పది కీలక పారామీటర్లలో ఉత్తమ పనితీరు కనబర్చాలి
- సర్క్యులర్ ఎకానమీ ఉ పిఎం సూర్య ఘర్‌పై విస్తృత అవగాహన కల్పించాలి.
జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి



**నంద్యాల (ప్రశ్న న్యూస్ )** జిల్లాలోని ఆరు మున్సిపాలిటీల్లో పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించి ప్రజలు స్వచ్ఛమైన గాలి పీల్చుతూ ఆహ్లాదకర జీవనం గడిపేలా మున్సిపల్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు. కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో స్వచ్ఛ సర్వేక్షణఉ2025లో భాగంగా నిర్దేశించిన 10 కీలక పారామీటర్లపై మున్సిపల్ కమిషనర్లతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణలో జిల్లాలోని ఆరు మున్సిపాలిటీలు మెరుగైన ర్యాంకులు సాధించేలా లక్ష్యంగా పెట్టుకొని ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా క్రింది పది పారామీటర్లలో ప్రతి మున్సిపాలిటీ ఉత్తమ పనితీరు కనబర్చాలని ఆదేశించారు.అదేవిధంగా మెప్మా కార్యక్రమాల ద్వారా మహిళలకు జీవనోపాధి అవకాశాలు పెంచాలని, ఈ రంగంలో జిల్లా ప్రస్తుతం రెండో స్థానంలో ఉన్న నేపథ్యంలో మరింత మెరుగైన ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో నంద్యాల, డోన్, నందికొట్కూరు, బేతంచెర్ల, ఆళ్లగడ్డ, ఆత్మకూరు మున్సిపల్ కమీషనర్లు శేషన్న, ప్రసాద్ గౌడ్, వెంకట్రామిరెడ్డి, హరిప్రసాద్, కిషోర్, రమేష్ బాబు లతో పాటు మెప్మా పిడి వెంకట దాసు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈ కిషోర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా
## వ్యవహరించాలి

- నిజాయితీ చాటుకున్న నర్సయ్యకు తీరు భేష్
- జాగిర్యాల గ్రామ సర్పంచ్ : గడల ప్రసాద్ పిలుపు
- నిజాయితీకి నిదర్శనం - పోయిన సెల్‌ఫోన్‌ను బాధితుడికి అందజేత




**భీంగల్ (ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా,భీంగల్ మండలం,జాగిర్యాల గ్రామంలో మానవీయ విలువలకు అద్దం పడే సంఘటన చోటుచేసుకుంది. మండలంలోని తాళ్ల రాంపూర్ గ్రామానికి చెందిన బండి నరేష్ భీంగల్ వైపు ప్రయాణిస్తున్న సమయంలో జాగిర్యాల గ్రామ పరిధిలో అతని సెల్‌ఫోన్ కింద పడిపోయింది. ఆ ఫోన్‌ను అదే గ్రామానికి చెందిన పౌరుడు గాండ్ల నర్సయ్య గుర్తించి, బాధ్యతాయుతంగా గ్రామ సర్పంచ్ గడల ప్రసాద్‌కు అప్పగించారు.సర్పంచ్ గడల ప్రసాద్,సెల్ ఫోన్ బాధితుడైన బండి నరేష్‌ను గ్రామపంచాయతీ కార్యాలయానికి పిలిపించి,వివరాలు అడిగి తెలుసుకొని,పోయిన సెల్‌ఫోన్‌ను అతనికి సురక్షతంగా అప్పగించారు. ఈ సందర్భంగా గడల ప్రసాద్ మాట్లాడుతూ, సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించినప్పుడే ఇలాంటి మంచి సంఘటనలు జరుగుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ చిన్నోళ్ల నవీన్, వార్డు సభ్యులు రాజేశ్వర్ పాల్గొన్నారు. నిజాయితీ చూపిన గాండ్ల నర్సయ్యను సర్పంచ్ గడల ప్రసాద్ అభినందించారు.

# ఆయుర్వేద పరంపర స్వర్ణయుగానికి నాంది

**- హైదరాబాద్ 'మూలికావనం'లో చారిత్రాత్మక సదస్సు దిగ్విజయం**















**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** భారతీయ ప్రాచీన వైద్య విధానాలైన ఆయుర్వేద, యూనాని మరియు పరంపర వైద్యాలకు పూర్వ వైభవం తీసుకొచ్చే దిశగా హైదరాబాద్‌లోని అజిత్ నగర్ 'మూలికావనం' వేదికగా ఆదివారం నిర్వహించిన ఁఆయుర్వేద ఔషధ మొక్కల అవగాహన మరియు శిక్షణ శిబిరంఁ అంచనాలను మించి అద్భుత విజయాన్ని అందుకుంది. పరంపర వైద్య చరిత్రలో ఒక నవశకాన్ని లిఖిస్తూ నిర్వహించిన ఈ సదస్సు, తెలుగు రాష్ట్రాల నలుమూలల నుండి తరలివచ్చిన వైద్యులలో నూతన ఉత్తేజాన్ని నింపింది.

### ఏకమైన మూడు మహా సంఘాలు ఉ చైతన్యం వైపు అడుగులు

ఆయుర్వేద పరంపరను కాపాడటమే లక్ష్యంగా మూడు ప్రధాన సంఘాలు చేతులు కలిపాయి. ఆయుర్వేద పరంపర మూలికా వైద్య మహా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సింహాచలం లక్ష్మణస్వామి, ఆల్ హెర్బల్ ట్రెడిషనల్ ప్రాక్టీషనర్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఏం డి రఫియుద్దీన్, మరియు ఆయుష్ యూనాని మెడికల్ ఆఫీసర్స్ వింగ్ (తెలంగాణ) ప్రెసిడెంట్ డాక్టర్ ఎం డి మిన్హాజుద్దీన్ ఖాన్ కలిసికట్టుగా ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తెలంగాణ మెడిసినల్ ప్లాంట్ బోర్డు అనుమతితో దాదాపు 700 రకాల ఔషధ మొక్కలున్న మూలికావనంలో ఈ శిబిరాన్ని నిర్వహించడం విశేషం.ముంచెత్తిన జనప్రవాహం ఉ క్రమశిక్షణతో కూడిన జ్ఞాన సముపార్జన చలిని సైతం లెక్కచేయక ఆంధ్ర, తెలంగాణ మరియు రాయలసీమ ప్రాంతాల నుండి దాదాపు 400 నుండి 500 మంది ప్రతినిధులు తరలివచ్చారు. నిర్మల్, ఆదిలాబాద్ వంటి సుదూర ప్రాంతాల నుండి వైద్యులు, విద్యార్థులు, పాతబస్తీ నుండి యూనాని విద్యార్థులు, ఆయుర్వేద ప్రొఫెసర్లు దండోపతండాలుగా తరలివచ్చారు. నిశ్శబ్దంగా, గంటల తరబడి చెట్ల కింద కూర్చుని మొక్కల గురించిన విజ్ఞానాన్ని వారు స్వీకరించిన తీరు నిర్వాహకులను సైతం ఆశ్చర్యపరిచింది.

### ప్రధాన ఆకర్షణగా 300 భారీ వర్ణ చిత్రాల ప్రదర్శన

ఈ సదస్సులో డాక్టర్ లక్ష్మణస్వామి రూపొందించిన 200కు పైగా భారీ వర్ణ చిత్రాల ప్రదర్శన, మరియు అదనంగా మరో 100 మొక్కల అరుదైన చిత్రాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. క్షేత్రస్థాయిలో మొక్కలను ఎలా గుర్తించాలో, వాటి ఔషధ గుణాలేమిటో లక్ష్మణస్వామి వివరిస్తుంటే సభికులు మంత్రముగ్ధులయ్యారు. మొక్కలను కన్నబిడ్డలుగా చూసుకునే ఆయన ప్రకృతి ప్రేమ ప్రతి ఒక్కరినీ కదిలించింది.

### విశిష్ట అతిథిగా డాక్టర్ రామచంద్ర రావు, సంఘంలో సభ్యత్వం

నేలకొండపల్లి నుండి విచ్చేసిన సిద్ధార్థ యోగ విద్యాలయం వ్యవస్థాపకులు డాక్టర్ రామచంద్ర రావు ఈ కార్యక్రమానికి వన్నె తెచ్చారు. లక్ష్మణస్వామి చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ, ఆయన స్వయంగా సంఘంలో ప్రాథమిక సభ్యత్వం తీసుకోవడం విశేషం. ఁధరణి మాతతో అనుసంధానమైన ఈ వైద్యాన్ని కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందిఁ అని ఆయన పిలుపునిచ్చారు. విటమిన్ బి-17 ప్రాముఖ్యతను వివరిస్తూ ఆయన చేసిన ప్రసంగం అందరినీ ఆకట్టుకుంది.

### నిర్వాహకుల నిరుపమాన కృషి 'అన్నదాత' అస్కరీ సాయం

ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో డాక్టర్ మహమ్మద్ జుల్ఫేకర్ అలీ అస్కరీ పాత్ర మరువలేనిది. అతిథులందరికీ ఎంతో ఉదారతతో భోజన సదుపాయం కల్పించిన 'అన్నదాత'గా ఆయన నిలిచారు. ప్రముఖ యునాని వైద్యులైన అతను తన ప్రసంగంతో అసలైన వైద్య విధానాలు ఏ విధంగా ఉంటాయో ఉదాహరణలతోనే వివరించారు, ఆయన ప్రసంగ చాతుర్యంతో అందరినీ అలరించారు, అలాగే ఎం డి మిన్హాజుద్దీన్ ఖాన్ ఎండిన (డ్రై) మొక్కల గురించి, యూనాని వైద్య విధానం గురించి విద్యార్థులకు సవివరంగా వివరించారు. ప్రధాన కార్యదర్శి ఆచార్య పసుల హరీష్ ఆధ్యాత్మికతకు, ప్రకృతికి ఉన్న సంబంధాన్ని వివరించగా, డాక్టర్ లతీఫ్ యూనాని వైద్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. పద్మ రామచంద్ర రావు ప్రకృతి యోగ రహస్యాలను వివరించి అందరి మన్ననలు పొందారు.

### ప్రభుత్వ గుర్తింపు ఉ 'పరంపర జ్ఞాన వాహిని' క్యాలెండర్ ఆవిష్కరణ

తెలంగాణ ఔషధ మొక్కల బోర్డు, జీవవైవిధ్య మండలి సహకారంతో అందించిన పార్టిసిపేషన్ సర్టిఫైట్లు విద్యార్థులకు మరియు పరంపర వైద్యులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. ఇదే వేదికపై ఆయుర్వేద విజ్ఞాన సర్వస్వం లాంటి ః పరంపర 2026ః క్యాలెండర్‌ను డాక్టర్ రామచంద్ర రావు గారు ఆవిష్కరించారు.లక్ష్యం దిశగా పోరాటం ఉ 'వన కళ్యాణం' పిలుపు

సింహాచలం లక్ష్మణస్వామి మాట్లాడుతూ పరంపర వైద్యులకు చట్టబద్ధమైన గుర్తింపు లభించే వరకు మా పోరాటం ఆగదు. ఏ సంఘమైనా, సంస్థ అయినా ఆయుర్వేదం కోసం మాతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉంటే మేము ఆహ్వానిస్తున్నాం. ఇక్కడ ఈగోలకు తావులేదుఁ అని స్పష్టం చేశారు. త్వరలోనే రైతులు, మరియు వైద్యుల సమన్వయంతో ఁవన కళ్యాణంఁ అనే భారీ కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నట్లు ఆయన ప్రకటించారు.

### కృతజ్ఞతలు..

ఈ కార్యక్రమ అనుమతికి సహకరించిన తెలంగాణ ఔషధ మొక్కల బోర్డు అధికారులకు, జీవవైవిధ్య మండలి అధికారులకు, విశిష్ట అతిథులకు మరియు తరలివచ్చిన వైద్యులందరికీ నిర్వాహకులు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఇలాంటి కార్యక్రమాలు కలిసి చేయాలనుకునేవారు ఈ నంబరుకు ఫోన్ చేయవచ్చని తెలిపారు 9908289830









# జర్నలిస్టులందరికి అక్రిడియేషన్ కార్డులు,ఆరోగ్య భీమా పథకాలు వర్తింపజేయాలి

### - తెలంగాణ జర్నలిస్టుల సంఘాల జేఏసీ కో కన్వీనర్ సత్యంగౌడ్ డిమాండ్



**హైదరాబాద్( ప్రశ్న న్యూస్)** విధులు నిర్వహించే ప్రతి జర్నలిస్టుకు తప్పకుండా అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని సత్యం గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జర్నలిస్ట్ ల అందరికి సమానంగా అక్రిడిషన్ కార్డులు,ఆరోగ్య భీమా పథకాలు అమలు చేయాలని, అటు ప్రభుత్వాలకు ఇటు ప్రజలకు వారధిగావుంటూ జీతాలులేని సేవలు చేస్తున్న గుర్తింపే లేదని,ప్రభుత్వం నుండి ఏ పథకాలు లేకపోగా ఇచ్చే అక్రిడిషన్ కార్డులు కూడా రెండు సంం రాలుగా జాప్యం చేయడం,తేదీలు వేసుకుంటూ పోవడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఆనాడు తెలంగాణ సాధన ఉద్యమంలో జర్నలిస్ట్ ల పాత్ర మరువలేనిదని, ఒకవిదంగా జర్నలిస్ట్ ల ప్రోత్సహాశీతోనే తెలంగాణ ఉద్యమం తారాస్థాయికి చేరి, తెలంగాణ సాదించగలిగామని గుర్తు చేశారు. తెలంగాణ సాగించుకొని ఇన్ని సంవత్సరాలయిన గత ప్రభుత్వంలో జర్నలిస్టులకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదేకోవలో ఈ రాష్ట్ర ప్రభుత్వం కూడా జర్నలిస్ట్ లను పూర్తిగా విస్మరించిదని ఆరోపించారు. ఇప్పటికైనా జర్నలిస్టుల సంక్షమశీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేయాలని తెలంగాణ జర్నలిస్ట్ సంఘాల కో కన్వీనర్ సత్యం గౌడ్ డిమాండ్ చేశారు.

# గీతంను సందర్శించిన డీఏవీ విద్యార్థులు



**పటాన్‌చెరు (ప్రశ్న న్యూస్)** గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ఇటీవల ఐఐటీ హైదరాబాదు ప్రాంగణంలోని డీఏవీ పబ్లిక్ స్కూల్ విద్యార్థుల కోసం ఒక ఆసక్తికరమైన ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించింది. వాస్తుశిల్పం, డిజైన్ ప్రపంచానికి సంబంధించిన విజ్ఞానదాయన పరిచయాన్ని అందించింది. పాఠశాల విద్యా విజ్ఞాన కార్యక్రమాలలో భాగంగా, డీఏవీలోని 10, 11, 12 తరగతులకు చెందిన 58 మంది విద్యార్థులు, మరో ముగ్గురు అధ్యాపకులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్శనలో భాగంగా, పలు ముఖాముఖి కార్యక్రమాలు, ఎగ్జిబిషన్లు, విద్యార్థులు చేపట్టిన పలు ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఇవి గీతంలోని విద్యా వాతావరణం, సృజనాత్మక సంస్కృతిని వెల్లడించాయి. స్టూడియో ఆధారిత అభ్యాసం, డిజైన్ ఆలోచన, అంతర్ విభాగ విధానాలతో సహా ఆర్కిటెక్చరల్ విద్య యొక్క ప్రధాన అంశాలను ఆర్కిటెక్చర్ అధ్యాపకులు, విద్యార్థి రాయబారులు పరిచయం చేశారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆర్. శ్రుతి గాల్లి నిర్వహించిన మందాల కార్యశాల ఈ పర్యటనకే తలమానికంగా నిలిచింది. లయబద్ధమైన సంగీతం నేపథ్యంలో స్టూడియో వాతావరణంలో ఏర్పాటు చేసిన ఈ కార్యశాల విద్యార్థులను నమూనా తయారీ, కూర్పు, దృశ్య వ్యక్తీకరణను అన్వేషించేలా ప్రోత్సహించింది. అదే సమయంలో అవగాహన, సృజనాత్మక వాతావరణాన్ని కూడా పెంపొందించింది. అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఆర్. స్నిగ్ధా రాయ్, ఆర్. శృతి గాల్లి, విద్యార్థి రాయబారులు మౌన్య, వేదాంశ్ ఫెయిత్, అరిత్ర తదితరులు డీఏవీ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆర్కిటెక్చర్ లో ్రీర్ అవకాశాలు, ప్రాంగణ జీవితం, సమస్యల పరిష్కారంలో సృజనాత్మకత యొక్క ప్రాముఖ్యతకు సంబంధించిన ప్రశ్నలకు వారు సమాధానాలు ఇచ్చారు. దగీతం ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన తీరు, ముఖాముఖి సంభాషణలను డీఏవీ బృందం ప్రశంసించింది. ఆర్కిటెక్చర్, డిజైన్ లో ్రీర్ అవకాశాలను అన్వేషించడానికి ఈ పర్యటన ప్రేరణను ఇచ్చినట్టు వారు అభిప్రాయపడ్డారు.

## కిష్టారెడ్డిపేట కేంద్రంగా నూతన డివిజన్

# ఏర్పాటు చేయండి

### - ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని కోరిన అఖిలపక్ష బృందం నాయకులు



**పటాన్‌చెరు(ప్రశ్న న్యూస్)** పరిపాలన సౌలభ్యం, ప్రజల సౌకర్యార్థం కిష్టారెడ్డిపేట కేంద్రంగా నూతన డివిజన్ ఏర్పాటు చేయాలని కోరుతూ పాత అమీన్పూర్ మండల పరిధిలోని ఎనిమిది గ్రామాల అఖిలపక్ష బృంద సభ్యులు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి గారికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జీఎంఆర్ ను కలిసి విజ్ఞాపన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2018లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం అమీన్పూర్ పేరుతో కిష్టారెడ్డిపేట, పటేల్ గూడ, సుల్తాన్పూర్, జానకంపేట, దాయర, ఐలాపూర్, ఐలాపూర్ తాండ, వడకపల్లి గ్రామాలతో కలిసి మండలాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో విలీనం చేయడం జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అమీన్పూర్ మున్సిపాలిటీనీ జిహెచ్ఎంసి లో విలీనం చేయడంతో పాటు బీరంగూడ, అమీన్పూర్ కేంద్రాలుగా రెండు డివిజన్లు ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ విభజనలో అమీన్పూర్ మండలానికి తీవ్ర అన్యాయం జరిగిందని వారు ఎమ్మెల్యేకు విన్నవించారు. 8 గ్రామాల పరిధిలో 60 వేలకు పైగా జనాభాతో పాటు సుల్తాన్పూర్ ఇండస్ట్రియల్ పార్క్ తో పాటు 40 వేలకు పైగా ఓటర్లు ఉన్నారని వారు తెలిపారు. పరిపాలన సౌలభ్యం, అభివృద్ధి వికేంద్రీకరణ కోసం కిష్టారెడ్డిపేట కేంద్రంగా నూతన డివిజన్ ఏర్పాటుకు సంపూర్ణ సహకారం అందించాలని వారు ఎమ్మెల్యేకు విన్నవించారు. అందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి.. ఈ అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లి నూతన డివిజన్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు ఈర్ల రాజు, మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్, మాజీ సర్పంచులు కృష్ణ , శ్రీకాంత్, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాల్యదశ నుండే లింగ సమానత్వంపై చైతన్యం అవసరం

### - జిల్లా సంక్షమ అధికారి : లక్ష్మరాజం

### - సిరిసిల్ల హైస్కూల్ విద్యార్థులకు "గుడ్ టచ్ - బ్యాడ్ టచ్" పై అవగాహన




**సిరిసిల్ల (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా,చంద్రంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినిఉవిద్యార్థులకు లింగ వివక్షతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అమెరికన్ ఇండియా ఫౌండేషన్ ఉ ఈవై స్కిల్ బ్రిడ్జ్ ప్రాజెక్ట్ ప్రతినిధులు,జిల్లా సంక్షమ శాఖ సంయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లింగ వివక్షత వల్ల కలిగే సామాజిక సమస్యలు, గుడ్ టచ్ఉబ్యాడ్ టచ్ అంశాలు, లింగ సమానత్వం యొక్క ప్రాధాన్యతపై విద్యార్థులకు సులభంగా, స్పష్టంగా అవగాహన కల్పించారు. బాలబాలికల భద్రత, పరస్పర గౌరవం, సమాన అవకాశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా సంక్షమ అధికారి లక్ష్మరాజం మాట్లాడుతూ,"లింగ వివక్షత సమాజ అభివృద్ధికి ప్రధాన అడ్డంకి. చిన్న వయసు నుంచే లింగ సమానత్వంపై అవగాహన కల్పిస్తేనే సమానత్వంతో కూడిన సమాజాన్ని నిర్మించగలం. విద్యార్థులు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అంశాలను తెలుసుకొని, ఎలాంటి సమస్య ఎదురైనా ధైర్యంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు లేదా సంబంధిత అధికారులను సంప్రదించాలి. బాలికలు, బాలురు సమానులనే భావనను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో అమలు చేయాలి" అని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కైరి పద్మ, ఫౌండేషన్ జిల్లా కో – ఆర్డినేటర్ మహేందర్, కో– ఆర్డినేటర్లు మమత, అర్చన, మహిళా సాధికారత కేంద్రం కో – ఆర్డినేటర్లు రోజా, దేవికతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా రాఘవేంద్ర



**కూకట్ పల్లి (ప్రశ్నన్యూస్)** ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా కూకట్ పల్లి విద్యార్థి అటొక్ రాఘవేంద్ర ఎన్నికయ్యారు. ఈ నెల 3,4,5 తేదీలలో శంషాబాద్ లో జరిగిన 44వ రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర అధ్యక్షులు డా రావల కృష్ణ సార్ నూతన కార్యవర్గంను ప్రకటించగా, కూకట్ పల్లి నుండి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా రాఘవేంద్ర, తరుణ్, శివమణి దక్కింది. రాఘవేంద్ర గతంలో కూకట్పల్లి నగర సంయుక్త కార్యదర్శిగా, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇంఛార్జీగా పనిచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పై నమ్మకం ఉంచి రాష్ట్ర కార్యవర్గం లో అవకాశం కల్పించిన రాష్ట్ర శాఖకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపా రు. రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలనుపరిష్కరించడంలో, వి ద్యార్థులలో జాతీయవాదం పెంచడానికి కృషి చేస్తామని తెలిపారు. నాయకులు యువజన నాయకులు పలువురు అభినందనలు తెలిపారు

## బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ఉమా కొండయ్య సేవలు ప్రశంసనీయం

### - బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు,నీలోజిపల్లి గ్రామ సర్పంచ్: అనుముల భాస్కర్



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండల భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ అధ్యక్షులు కత్తెరపాక ఉమా కొండయ్య జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మంగళవారం బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు,నీలోజిపల్లి గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, మిఠాయిలు తినిపించి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అనుముల భాస్కర్ మాట్లాడుతూ, "పార్టీ బలోపేతం కోసం నిరంతరం శ్రమిస్తున్న ఉమా కొండయ్య కార్యకర్తలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ ఆదర్శంగా నిలుస్తున్నారు. వారి నాయకత్వంలో బోయినిపల్లి మండలంలో బీఆర్ఎస్ మరింత బలపడాలని, ప్రజా సేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షస్తున్నాను. ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్షు కలగాలని,ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షంచారు.

## మిల్లర్లపై మంత్రి నాదెండ్ల మనోహర్ ఆగ్రహం



**విజయనగరం( ప్రశ్న న్యూస్)** జిల్లాలోని రైస్ మిల్లర్లపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఆయన బొండపల్లిలోని లక్ష్మనారాయణ మోడరన్ రైస్ మిల్లును మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా మిల్లర్ల అసోసియేషన్ నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ధాన్యాన్ని మర పట్టి ప్రభుత్వానికి అప్పగించడంలో తీవ్ర నిర్లక్ష్యన్ని ప్రదర్శిస్తున్నారని మంత్రి అసహనాన్ని వ్యక్తం చేశారు. సీఎంఆర్ విషయంలో ఎందుకు వెనుకబడ్డారని నిలదీశారు. ఇప్పటికి కేవలం 17 శాతం మాత్రమే పూర్తి చేయడం పట్ల అసంతృప్తిని వ్యక్తం చేశారు. బ్యాంకు గ్యారంటీల విషయంలో కూడా జిల్లాలోని మిల్లర్లకు వెసులుబాటు ఇచ్చామని, అయినప్పటికీ మిల్లింగ్ విషయంలో పెద్దగా శ్రద్ధ చూపడం లేదని అన్నారు. రోజుకి 150 ఏసికేల చొప్పున మిల్లింగ్ చేయాలని, ఈ నెల 8 వ తేది లోగా 45,000 మెట్రిక్ టన్నులు పూర్తి చేయాలని మిల్లర్లను మంత్రి ఆదేశించారు. గోదాములు, నిల్వ సమస్య రాకుండా చర్యలు తీసుకుంటామని, ఎఫ్సిఐ అంశాన్ని కూడా పరిష్కరించామని తెలిపారు. రైతులకు ఇబ్బంది కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. క్యూ ఆర్ కోడ్ ప్రవేశపెట్టి దేశంలోనే మన రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని మంత్రి పేర్కొన్నారు. మంత్రి మనోహర్ తో బాటు, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ఎండి ఎస్.డిల్లీరావు, జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి, ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, డిసిఎంఎస్ చైర్మెన్ గొంప కృష్ణ, జెసి సేధు మాధవన్, ఇతర అధికారులు, కూటమి నాయకులు, మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులు వెంకటరావు తదితరులు ఉన్నారు.

## చందానగర్ సర్కిల్ పేరు మార్చవద్దు

### - ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు చేస్తున్న రేవంత్ సర్కార్



**శేర్లింగంపల్లి (ప్రశ్న న్యూస్)** చందానగర్ సర్కిల్ పేరును మియాపూర్ సర్కిల్‌గా మార్చడం, అలాగే కొత్తగా ఏర్పాటు చేసిన మాదాపూర్ సర్కిల్‌ను కూకట్పల్లి జోన్‌లో కలపడం పై స్థానికుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రజల అభిప్రాయం లేకుండానే అధికారులు ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడాన్ని శేర్లింగంపల్లి మండల సీపీఎం నాయకులు చల్ల శోభన్ తీవ్రంగా ఖండించారు. సీపీఎం నాయకుడు శోభన్ మాట్లాడుతూ"చందానగర్ సర్కిల్ పేరు మార్చడాన్ని స్థానికులు ఘాటుగా వ్యతిరేకిస్తున్నారు. అయినప్పటికీ ప్రజలతో చర్చించకుండా అధికారులు తీసుకున్న ఈ తొందరపాటు నిర్ణయాలు ప్రజాస్వామ్యానికి విరుద్ధం" అని విమర్శించారు. కొత్తగా ఏర్పాటు చేసిన మాదాపూర్ సర్కిల్‌ను కూకట్పల్లి జోనల్ పరిధిలోకి చేర్చడం కూడా శేర్లింగంపల్లి ప్రజల్లో తీవ్రమైన అసంతృప్తికి దారితీసిందని తెలిపారు. "మాదాపూర్ సర్కిల్ పూర్తి స్థాయిలో శేర్లింగంపల్లి నియోజకవర్గానికి అనుబంధమైన ప్రాంతం. ఇలాంటి కీలక పరిపాలనా మార్పులపై ప్రజల అభిప్రాయం తీసుకోకపోవడం అన్యాయం" అని శోభన్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, మాదాపూర్ సర్కిల్‌ను వెంటనే కూకట్పల్లి జోన్ నుండి వేరు చేసి తిరిగి శేర్లింగంపల్లి జోన్‌లో కలపాలని సీపీఎం పార్టీ తరపున డిమాండ్ చేశారు. స్థానిక సమస్యలపై ఇలాంటి ఏకపక్ష పరిపాలనా నిర్ణయాలు ప్రజల్లో తీవ్ర ఆవేదనకు, వ్యతిరేకతకు దారితీస్తున్నాయని ఆయన హెచ్చరించారు.

## బెంగళూరు విజయవాడ ఎకనామిక్ కారిడార్ జాతీయ రహదారి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్:- ఏ శ్యాం ప్రసాద్.



**పుట్టపర్తి ( ప్రశ్న న్యూస్)** బెంగళూరు విజయవాడ ఎకనామిక్ కారిడార్ లో భాగంగా పుట్టపర్తి మండలం వానవోలు వంకరకుంట మధ్య జాతీయ రహదారి 544జి ప్యాకేజీ 2 లో సోమవారం చేపట్టిన జాతీయ రహదారి పనులను. మంగళవారం జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ తో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్. జాతీయ రహదారి 544 జి ఉ బెంగుళూరు విజయవాడ ఎకనమిక్ కారిడార్ పై నాలుగు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ లను సాధించడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు రాజ్ ఫత్ ఇన్ఫ్రాక్రాన్ ప్రయివేట్ లిమిటెడ్ సిఎండి జగదీష్ కదం కలెక్టర్ ఎస్పీలకు వివరించారు. ఈ సందర్భంగా రహదారి నిర్మాణం జరుగుతున్న ప్రాంతాన్ని మొత్తం కలియతిరిగి పరిశీలించారు. 52 కిలోమీటర్ల దూరం కంటిన్యుయస్ బ్యిటుమనస్ రోడ్డును 7 రోజుల పాటూ నిరంతరాయంగా నిర్మాణాన్ని సాగించి రికార్డు సాధిస్తామన్న ధీమాను నిర్మాణ సంస్థ సిఎండి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి తాసిల్దార్ కళ్యాణ్ చక్రవర్తి, నిర్మాణ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.ఐ.ఆర్ అమలులో స్పష్టమైన పురోగతి సాధించాలి

### - కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నిజామాబాద్(ప్రశ్న న్యూస్)** ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) సన్నాహక ప్రక్రియను ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో పక్కాగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశాలు ఉన్నందున ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా తుది ఓటరు జాబితాను పక్కాగా రూపొందించాలని అన్నారు. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో ఎస్.ఐ.ఆర్ అమలు తీరు, ముసాయిదా ఓటరు జాబితాపై కలెక్టర్ మంగళవారం నగర పాలక సంస్థ సమావేశ మందిరంలో ఏ.ఈ.ఆర్.ఓలు, బీ.ఎల్.ఓ సూపర్వైజర్లతో సమీక్ష నిర్వహించారు. ఒక్కో పోలింగ్ కేంద్రం వారీగా ఎస్.ఐ.ఆర్ అమలును పరిశీలిస్తూ, పనితీరులో వెనుకంజలో ఉన్న ఏ.ఈ.ఆర్.ఓలు, బీ.ఎల్.ఓ సూపర్వైజర్లను కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సంఘం నియమ, నిబంధనలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని, అర్బన్ సెగ్మెంట్ పరిధిలోని 301 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఎస్.ఐ.ఆర్ అమలులో స్పష్టమైన ప్రగతి సాధించాల్సిందేనని స్పష్టం చేశారు. ఎస్.ఐ.ఆర్ సన్నాహక అమలులో అర్బన్ సెగ్మెంట్ వెనుకంజలో ఉందని, ఈ పరిస్థితిలో మార్పు తేవాలన్నారు. ఒక్కో పోలింగ్ కేంద్రం వారీగా బీఎల్ఓలతో మ్యాపింగ్ ను పక్కాగా జరిపించాలని, అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా నిశిత పరిశీలన జరపాలని ఆదేశించారు. ఎస్.ఐ.ఆర్ సన్నాహక ప్రక్రియ అమలులో పురోగతిపై తాను వారాంతంలో మళ్ళీ సమీక్ష నిర్వహిస్తానని అన్నారు. ఓటరు జాబితా రూపకల్పనలో ఎలాంటి తప్పిదాలు ఉండకూడదని, ఒత్తిళ్ళు, ప్రలోభాలకు లొంగకుండా పూర్తి పారదర్శకంగా జాబితా ఉండాలన్నారు. ఓటరు జాబితాపై ఏవైనా ఫిర్యాదులు వస్తే సంబంధిత బీ.ఎల్.ఓలు, సూపర్వైజర్లను బాధ్యులుగా పరిగణిస్తామని హెచ్చరించారు. ఓటరు జాబితాను ఏ.ఈ.ఆర్.ఓలు, ఈ.ఆర్.ఓలు కనీసం 5 శాతం మేరకైనా ర్యాండమ్ గా చెక్ చేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ జాబితాలో బోగస్ ఓటర్లు ఉండరాదని, అదే సమయంలో అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుండి తప్పిపోకూడదని అన్నారు. కొత్తగా విలీనం అయిన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ, క్షేత్రస్థాయిలో నిశిత పరిశీలన జరపాలని కలెక్టర్ హితవు పలికారు. సవాలుతో కూడుకుని ఉండే ఎన్నికల విధులను ఎంతో అప్రమత్తతో నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలు నియంత్రిద్దాం

**- మాజీ సైనికుడు సంతోష్ రెడ్డి**




నాచారం,(ప్రశ్న న్యూస్) సమాజ శ్రేయస్సుకు మాదకద్రవ్యాల నియంత్రణ ఎంతో ముఖ్యమని ఈగల్ టీం డీఎస్పీ సైదులు అన్నారు. నాచారం యాంటీ డ్రగ్స్ ఫోరం నిర్వాహకులు మాజీ సైనికుడు సంతోష్ రెడ్డి, నంది కొండ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. నాచారం చౌరస్తా నుండి హెచ్ఎంటి నగర్ పార్క్ వద్దకు నిర్వహించిన ఈ ర్యాలీలో పాఠశాల విద్యార్థులు భారీగా పాల్గొన్నారు. పలు కాలనీలలో తిరుగుతూ మాదకద్రవ్యాల వల్ల జరిగే నష్టాలు పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి సైదులు మాట్లాడుతూ యువత ఉజ్వల భవిష్యత్‌ను నాశనం చేసే మాదకద్రవ్యాల వినియోగాన్ని పూర్తిగా రూపుమాపేందుకు ప్రజలంతా భాగస్వాములు కావాలన్నారు. మాదకద్రవ్యాల నియంత్రణకు ఉద్యమంలా ప్రతిఒక్కరూ కదిలిరావాలన్నారు. తమ చుట్టుపక్కల ప్రాంతాలలో ఎవరైనా డ్రగ్స్ క్రయవిక్రయాలు జరిపినట్లైతే 1908 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. నాచారం యాంటీ డ్రగ్స్ ఫోరం నిర్వాహకులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. మాజీ సైనికుడు సంతోష్ రెడ్డి నందికొండ శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నియంత్రణపై రెండవసారి ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులకు మెడల్స్ తో పాటు సర్టిఫికేట్స్ అందించింది. ఈ కార్యక్రమంలో నాచారం పోలీస్ సిబ్బంది, ఈగల్ టీం సిబ్బంది, నాచారం మరియు హెచ్ఎంటి నగర్ డెవలప్మెంట్ ఫోరమ్ సభ్యులు పాల్గొన్నారు.

# "గంజాయి" మహమ్మారితో సమాజానికి ముప్పు


**- యుటిఎఫ్ కరపత్రాల ఆవిష్కరణలో బద్వేల్ అర్బన్ సీఐ ఎస్.లింగప్ప**



**బద్వేలు** గంజాయి మహమ్మారి సమాజానికి తీవ్ర ముప్పు అని, దానిని సమాజం నుండి తరిమికొట్టేందుకు ఉపాధ్యాయులు తమ వంతు పాత్రను పోషించాలని బద్వేల్ అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్.లింగప్ప పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం బద్వేలు లోని అర్బన్ పోలీస్ స్టేషన్లో యుటిఎఫ్ రూపొందించిన "బావి భారత పౌరులను గంజాయి బారి నుండి కాపాడుకుందాం" అనే కరపత్రాలను ఆయన ఆవిష్కరించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో చాప కింద నీరులా విస్తరిస్తున్న గంజాయితో సమాజానికి తీవ్రమైన ముప్పు వాటిల్లనున్నదని, దాని బారి నుండి విద్యార్థులను, యువతను కాపాడటం ద్వారా రాష్ట్ర భవిష్యత్తును రక్షించుకుందామంటూ సామాజిక ఉద్యమం పేరుతో యుటిఎఫ్ కరపత్రాన్ని రూపొందించడం అభినందనీయమన్నారు. సమస్యలను, ఒత్తిడిలను అధిగమించలేకపోవడం పోటీని తట్టుకోలేకపోవడం, కుటుంబాలలో భావోద్రేకాలను పంచుకునే స్వేచ్ఛ లేకపోవడం, ఆన్లైన్ గేమ్స్, సోషల్ మీడియా వ్యసనం, సైబర్ ప్రభావం వల్ల విద్యార్థులు, యువత ప్రత్యేక ఆనందం పేరుతో గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలవుతున్నారన్నారు. గంజాయి నిరోధానికి ప్రభుత్వం చర్యలు చేపడుతున్నా దాని ప్రభావం రోజురోజుకు పెరగడమే కాకుండా ఆనందంగా గడుపుతున్న కుటుంబాల్లో కల్లోలాలను సృష్టిస్తున్నదని పేర్కొన్నారు. గంజాయి మహమ్మారి ఎంతోమంది యువకుల జీవితాలలో చీకటిని నింపి, వారి జీవితాలను నాశనం చేస్తున్నదన్నారు. గంజాయి వల్ల యువత విచక్షణ కోల్పోవడమే కాకుండా, సహనాన్ని కోల్పోయి సంఘ విద్రోహ శక్తులుగా మారిపోతున్నారన్నారు. విద్యార్థులు, యువత గంజాయి లాంటి మారక ద్రవ్యాల వైపు వెళ్లకుండా చైతన్య పరచడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు.యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్, జిల్లా కార్యదర్శి కె.సుధాకర్ మాట్లాడుతూ గంజాయి ప్రభావం రోజురోజుకు విపరీతంగా పెరిగిపోతున్నదన్నారు. ఒకప్పుడు ఎక్కడో చాటు మాటుగా సాగిన గంజాయి ప్రయాణం నేడు పాఠశాల పరిసరాల వరకు వచ్చి చేరిందన్నారు. విద్యార్థులు, యువత గంజాయికి బానిసలుగా మారి వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. గతంలో సిగరెట్ రూపంలో మాత్రమే లభించే గంజాయి నేడు చాక్లెట్స్, బిస్కెట్స్ రూపంలో పాఠశాలలు, కళాశాలల వద్ద దొరకడం తీవ్రమైన ప్రమాదానికి సంకేతమన్నారు. విద్యార్థులను, యువతను టార్గెట్ చేసి తమ సామ్రాజ్యాన్ని మరింత విస్తరించే పనిలో గంజాయి ముఠాలు వ్యవహరిస్తున్నాయని ఆందోళన వెలిబుచ్చారు. గంజాయిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన వారిపై గంజాయి మాఫియా దాడులకు తెగబడిన సంఘటనలు సైతం గతంలో రాష్ట్రంలో చోటు చేసుకున్నాయన్నారు. వీటిని నిరోధించడం కోసం ప్రభుత్వం చేపట్టే చర్యలు సత్ఫలితాలను ఇవ్వడం లేదన్నారు. గంజాయి వల్ల ఏదైనా సంఘటనలు జరిగినప్పుడు మాత్రమే స్పందించడం కాకుండా గంజాయి నిరోధానికి పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. గంజాయి మాఫియా ఆగడాలను అరికట్టేందుకు వారిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గంజాయి మాఫియా పై కఠినమైన చర్యలు తీసుకోవడంతో పాటు, గంజాయి సేవించడం వల్ల కలిగే దుష్పరిణామాలను వివరిస్తూ అవగాహన క్యాంపులను నిర్వహించాలని వారు కోరారు. మెడికల్ క్యాంపులను తరచూ నిర్వహిస్తూ గంజాయికి బానిసలైన వారిని గుర్తించి తగిన చికిత్స ఇప్పించే బాధ్యతను ప్రభుత్వం చేపట్టాలన్నారు. గంజాయి నిరోధానికి యుటిఎఫ్ తన వంతు పాత్రను పోషిస్తుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సిపిఎస్ కన్వీనర్ ఎన్.పవన్ కుమార్, బద్వేలు మండల అధ్యక్షులు ఎస్.దేవానందం, సహాధ్యక్షులు వై.రామయ్య, గోపవరం మండల ప్రధాన కార్యదర్శి ఎం.రామచంద్రయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎం.నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కరోనా కాలంలో ప్రారంభమైన సేవలు నేటికీ నిర్విరామంగా కొనసాగింపు హర్షణీయం

- ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత : వి. నరేందర్ రెడ్డి ప్రశంసలు
- సేవా భావనకు గుర్తింపు -డాక్టర్ మధు మహేష్‌కు ఘన సన్మానం
- భవిష్యత్తులో మరిన్ని సేవలు - ట్రస్ట్ నిర్వాహకుల సంకల్పం



వేములవాడ (ప్రశ్న న్యూస్)సామాజిక సేవలే లక్ష్యంగా నిరంతరం కార్యక్రమాలు నిర్వహిస్తున్న వేములవాడకు చెందిన మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని వీఎన్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, ఆల్ఫోర్స్ విద్యాసంస్థల (తెలంగాణఉమహారాష్ట్ర) అధినేత వి. నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ మధు మహేష్ ను మంగళవారం కరీంనగర్ కొత్తపల్లి ఈఉటెక్నో స్కూల్‌లో శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, కరోనా విపత్తు సమయంలో దాతల సహకారంతో ప్రారంభించిన అన్నదాన సేవలు ఇప్పటికీ నిరంతరంగా కొనసాగడం గొప్ప విషయమన్నారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు ఆర్థిక సాయం అందిస్తూ, పలు సేవా కార్యక్రమాల ద్వారా ట్రస్ట్ సమాజానికి ఆదర్శంగా నిలుస్తోందని ప్రశంసించారు. భవిష్యత్తులోనూ ఇలాంటి సేవలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.అనంతరం ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ మధు మహేష్ మాట్లాడుతూ, తమ సేవలకు లభించిన గుర్తింపు ట్రస్ట్ సభ్యుల్లో మరింత ఉత్సాహాన్ని నింపిందన్నారు. దాతల సహకారం, స్వచ్ఛంద సేవకుల నిబద్ధతతోనే సేవా కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. రానున్న రోజుల్లో అన్నదానంతో పాటు అవసరమైన వారికి మరింత సహాయం అందించే దిశగా ట్రస్ట్ ముందుకెళ్తుందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో వి.ఎన్.ఆర్. ఫౌండేషన్ ప్రతినిధులు, మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పీ.వి. మాధవరాజు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత

**- మెట్‌పల్లి సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు**



మెట్‌పల్లి (ప్రశ్న న్యూస్) రోడ్డు భద్రత అనేది సమాజంలోని ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని జగిత్యాల జిల్లా, మెట్‌పల్లి సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు స్పష్టం చేశారు. మంగళవారం మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్డు సురక్ష అభియాన్‌ఉ2026 కార్యాచరణకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి పౌరుడు ట్రాఫిక్ నియమాలను కట్టుదిట్టంగా పాటించాలని సూచించారు. ముఖ్యంగా న్యాయవాదులు సమాజంలో అవగాహన పెంచడంలో ముందుండాలని పిలుపునిచ్చారు.అనంతరం నారం అరుణ్ కుమార్, జి. ప్రణయ్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్లతో కలిసి కోర్టు ఆవరణలో రోడ్డు భద్రతపై పోస్టర్లను అతికించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి గజెల్లి రామ్ దాస్, లోక్ అదాలత్ సభ్యులు వడ్డేపల్లి శ్రీనివాసన్, జేడి సుధాకర్, మీడియేషన్ కోఆర్డినేటర్లు ఒజ్జెల శ్రీనివాస్, బక్కూరి రమేష్, మహిళా న్యాయవాదులు కాజీపేట స్రవంతి, ఒజ్జెల శ్రీలేఖ, లోకిని హరి చందనతో పాటు పలువురు బార్ సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణలోని ఎం ఎస్ ఎం ఈ లను రక్షించండి

వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్న సూక్ష్మ చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలను రక్షించాలని ప్రభుత్వానికి తెలంగాణ స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి చందర్ బాబు, ఎంఏ వాసే, ఉపాధ్యక్షులువెంకట రాజు మాట్లాడారు. ప్రభుత్వ సంస్థలకు అవసరమైన ఉత్పత్తులను అందిస్తూ మనుగడ సాగించే ఎం ఎస్ ఎం ఈ ల పట్ల వివక్ష ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వం నిబంధనల ప్రకారం ఎం ఎస్ ఎం ఈ లకు ఇవ్వాల్సిన వర్క్ ఆర్డర్లను భారీ పరిశ్రమలకు ఇస్తుండడంతో తమ పరిస్థితి అగమ్య గోచారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ప్రభుత్వం విద్యాశాఖకు సంబంధించిన టెండర్ ను నిబంధనలకు విరుద్ధంగా ఇతర రాష్ట్రానికి చెందిన భారీ పరిశ్రమకు అప్పగించిందని అన్నారు. సదరు కంపెనీ స్థానిక కంపెనీలు 15 వేలకు అందించే వస్తువులను 33,466 లకు అధిక టెండర్ వేసి దక్కించుకుందని అన్నారు. విద్యాశాఖ టెండర్ ప్రక్రియలో జరిగిన అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలని విజిలెన్స్ శాఖను కోరినట్లు తెలిపారు. కొద్దిమంది వ్యక్తులకు లబ్ధి చేకూర్చేందుకు రెట్టింపు ధరలకు టెండలను వేసి ఇటు ఎం ఎస్ ఎం ఈ లకు అటు రాష్ట్ర ప్రజలకు తీవ్ర నష్టం చేస్తున్నారని అన్నారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి టెండర్లు జరిగిన అక్రమాలను సరి చేయడమే కాకుండా ఎం ఎస్ ఎం ఈ లకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## హైదరాబాద్‌లో ఇకెబానా వార్షిక ప్రదర్శన

ఇకెబానా ఇంటర్నేషనల్ హైదరాబాద్ చాప్టర్ చ250 ఆధ్వర్యంలో బేగంపేట్ మారిగోల్డ్ హోటల్‌లో వార్షిక ఇకెబానా ప్రదర్శన ఘనంగా జరిగింది."ఈవబబితిలవ ఊబీవబ ? గాష్ట్రజీతీజీ గాఇఫ్ట్రనీసీశ్రీ నీట ఎవిఎజీనిజీ 130 ఏళ్ల వేడుక" అనే థీమ్‌తో నిర్వహించిన ఈ ప్రదర్శనలో 27 మంది సభ్యులు రూపొందించిన 30 పుష్ప అలంకరణలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయం ఉ సహకార శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ ఐఏఎస్ ప్రదర్శనను ప్రారంభించి, పుష్పాల వినియోగం, కళాత్మకతపై ప్రశంసలు కురిపించారు. ఇకెబానా కళ భారత?జపాన్ సాంస్కృతిక సంబంధాలకు వారధిగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.

## మహిళల భారీ కలశ యాత్ర

**హైదరాబాద్** బేగంబజార్ భక్తి వైభవంతో కళకళలాడింది. శ్రీ మహా భాగవత్ కథ ప్రవచనాల సందర్భంగా ఫీల్ఖానాలోని శ్రీకృష్ణ దేవాలయంలో శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం 501 మంది మహిళలు తలపై కలశాలను ధరించి నిర్వహించిన భారీ కలశ శోభాయాత్ర భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. భక్తి గీతాలు, నృత్యాలతో శోభాయాత్ర ఆధ్యాత్మిక వాతావం ణాన్ని సృష్టించింది. .దైవ రూపాల్లో కళాకారుల వేషధారణ శోభాయాత్రకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఫీల్ఖానా నుంచి ప్రారంభమైన ఈ శోభాయాత్ర అజిత్ ప్లాజా మీదుగా సంగ్రుషి భవన్కు చేరుకోగా, బేగంబజార్ ప్రాంతమంతా ఆధ్యాత్మిక కాంతులతో వెల్లివిరిసింది. ఈ కలశ యాత్రను, ప్రముఖ సంఘ సేవకులు, మోతిలాల్ తివాడి, విష్ణు గోపాల్ తివాడి, ల నేతృత్వంలో, బేగంబజార్ పరిసర ప్రాంతాల్లో, దాదాపు నాలుగు కిలోమీటర్లు మేరకు, శోభయాత్ర, కన్నుల పండుగ, రాత్రి వరకు కొనసాగింది

# కోనసీమలో ఆగని బ్లోవుట్..

**కాకినాడ,** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం ఇరుసుమండ గ్రామంలో సంభవించిన బ్లోఅవుట్ మంటలు ప్రస్తుతం తగ్గుముఖం పడుతున్నాయి. సుమారు 15 గంటల పాటు భీకరంగా ఎగసిపడిన మంటల తీవ్రత ఇప్పుడు కొంత మేర తగ్గడంతో స్థానిక ప్రజలు ఊపిరి పీల్చుకుంటున్నారు. కానీ మంటలు ఇంకా అదుపులోకి రాలేదని అధికారులు తెలిపారు. ఓఎన్జీసీ (గాఔఉఅ) సాంకేతిక సిబ్బంది ఆధ్వర్యంలో మంటలను అదుపు చేసేందుకు సోమవారం ఉదయం నుంచి ముమ్మర ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. అంబ్రెల్లా ఫార్మ్ (గొడుగు రూపం) విధానం ద్వారా భారీ పైప్‌లైన్లతో గొడుగు ఆకారంలో నీటిని లోపలికి పంపిస్తూ, ఆ ప్రాంతాన్ని మొత్తం కూలింగ్ చేస్తున్నారు. నిన్నటితో పోల్చితే పరిస్థితి 50 శాతం వర మంటలు అదుపులోకి వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. ఇరుసుమండలో ఘటనా స్థలంలో పరిస్థితిని కోనసీమ జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ ఎప్పటికప్పుడు సమీక్షిస్తుండగా, ఎంపీ హరీష్ మాధుర్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్నారు. సోమవారం నాడు మంటల తీవ్రత ఎక్కువగా ఉండటంతో రింగ్ లోపలికి వెళ్లేందుకు సాహసించని ఓఎన్జీసీ సిబ్బంది, నేడు మంటలు కాస్త తగ్గడంతో దగ్గరకు వెళ్లి మంటలను పూర్తిగా ఆర్పేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ముందు జాగ్రత్త చర్యగా ఇప్పటికే ఇరుసుమండ గ్రామాన్ని అధికారులు పూర్తిగా ఖాళీ చేయించారు. గ్రామానికి చెందిన ప్రజలు గత రాత్రంతా బిక్కుబిక్కుమంటూ గడిపారు. సమీప పరిసర ప్రాంతాల్లోని కొబ్బరి చెట్లు మంటలకు కాలిపోయాయి. చుట్టుపక్కల వరి రైతులు మంటల భయంతో నారుమళ్లు పనులు ఆపేశారు. ఈ బ్లా అవుట్ రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగించింది. అయితే బాధిత రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటామని భరోసా ఇచ్చింది.

### బ్లో అవుట్ అంటే ఏమిటి?

భూమి లోపల చమురు లేదా గ్యాస్ నిక్షేపాలు భారీ పీడనం వద్ద ఉంటాయి. వీటి కోసం మెషిన్లతో డ్రిల్లింగ్ చేసినప్పుడు, ఆ పీడనాన్ని నియంత్రించడానికి ప్రత్యేకమైన డ్రిల్లింగ్ మడ్ అనే ద్రవాన్ని బావిలోకి పంపుతారు. ఈ ద్రవం బరువు లోపలి పీడనాన్ని తగ్గిస్తుంది. అయితే, కొన్నిసార్లు భూగర్భంలో ఊహించని విధంగా పీడనం ఒక్కసారిగా పెరిగినప్పుడు లేదా డ్రిల్లింగ్ మడ్ బరువు తగ్గిన సమయంలో లోపలి గ్యాస్, చమురు నియంత్రణ తప్పి అత్యంత వేగంతో పైకి తన్నుకొస్తాయి. అలా రావాన్ని కిక్ అంటారు. ఈ కిక్ ను నియంత్రించలేకపోతే అది బ్లో అవుట్ గా మారి భారీగా ఆస్తి, ప్రాణనష్టం సంభవించేలా చేస్తుంది.

### నియంత్రించడం చాలాకష్టం

సాధారణంగా ఇలాంటి ప్రమాదాలను ఆపడానికి బావి ముఖద్వారం వద్ద బ్లో అవుట్ ప్రివెంటర్ అనే భారీ యంత్రాన్ని అమర్చుతారు. ఇది ఒక రకమైన సేఫ్టీ వాల్వ్ లాంటిది. లోపలి నుంచి పీడనం పెరిగినప్పుడు ఇది బావిని గట్టిగా మూసేస్తుంది. కానీ, ఇరుసుమండ వంటి ఘటనల్లో.. మరమ్మతులు చేస్తున్నప్పుడు లేదా యంత్రం పాతదైనప్పుడు ఈ బి.ఓ.పి సరిగ్గా పనిచేయకపోవచ్చు. గ్యాస్‌తో పాటు రాళ్లు, ఇసుక వంటివి రావడం వల్ల వాల్వ్‌లు దెబ్బతిని గ్యాస్ బయటకు లీక్ అవుతుంది. ఒకసారి బ్లో అవుట్ జరిగి మంటలు అంటుకున్నాక, వాటిని ఆర్పడం చాలా క్లిష్టమైన ప్రక్రియ.

### మంటలు ఆర్పడం చాలా కష్టం

బావి నుంచి గ్యాస్ నిరంతరం అత్యంత వేగంతో బయటకు వస్తుంటుంది. నీళ్లు చల్లినా ఆ వేగానికి అవి ఆవిరైపోతాయి. మంటల వల్ల బావి చుట్టూ ఉన్న పరికరాలు, ఇనుప రిగ్గులు కరిగిపోయి ఒక ముద్దలా తయారవుతాయి. వీటిని తొలగించకుండా బావి ముఖద్వారాన్ని మూయడం అసాధ్యం. మంటలు ఆర్పే క్రమంలో గ్యాస్ లీక్ అవుతూనే ఉంటుంది. అది మళ్ళీ పేలిపోయే అవకాశం ఉన్నందున నిపుణులు చాలా నెమ్మదిగా, జాగ్రత్తగా అడుగులు వేయాల్సి ఉంటుంది. సాధారణంగా ఇలాంటి సందర్భాల్లో డైనమిక్ కిల్లర్ అనే పద్ధతిని వాడతారు. అంటే మంటలు ఎగసిపడుతున్న బావిలోకి అత్యధిక పీడనంతో భారీ మొత్తంలో డ్రిల్లింగ్ మడ్ లేదా సిమెంట్‌ను పంపి లోపలి గ్యాస్‌ను అణచివేస్తారు. కొన్నిసార్లు ప్రమాదం జరిగిన బావికి కొద్ది దూరంలో మరో బావిని తవ్వి, భూగర్భంలోనే ఆ గ్యాస్ ప్రవాహాన్ని మళ్లించి అసలు బావిని మూసేస్తారు. అందుకే రోజుల నుండి వారాల సమయం పడుతుంది.

### మానవ తప్పిదం వల్లనే బ్లో అవుట్ ?

డ్రిల్లింగ్ చేస్తున్నప్పుడు బావి లోపల పీడనంలో వచ్చే చిన్న మార్పులను కూడా గుర్తించే సెన్సార్లను నిరంతరం గమనిస్తూ ఉండాలి. బ్లో అవుట్ ప్రివెంటర్ (బాఖ) యంత్రాలను కాలానుగుణంగా పరీక్షించాలి, నాణ్యమైన పరికరాలనే వాడాలి. డ్రిల్లింగ్ మడ్ సాంద్రతను ఎప్పటికప్పుడు లెక్కిస్తూ, భూగర్భ పీడనాన్ని తట్టుకునేలా జాగ్రత్త పడాలి. ఇలాంటి అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు సెకన్ల వ్యవధిలో ఎలా స్పందించాలో సిబ్బందికి అంతర్జాతీయ స్థాయి శిక్షణ ఇవ్వాలి. కానీ ఇసురుమండ బ్లోఅవుట్ సమయంలో మానవ తప్పిదం జరిగినట్లుగా భావిస్తున్నారు.

# సంక్రాంతికి ఊర్లకు వెళ్తున్నారా

**- అయితే ఈ జాగ్రత్తలు మీకోసమే**




రాబోవు సంక్రాంతి పండుగకు ఊర్లోకి వెళ్లే ప్రజల కోసం నేరేడ్మెట్ పోలీసులు పబ్లిక్ అడ్రస్ సింగ్ సిస్టం ద్వారా దొంగతనాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రచార కార్యక్రమం మొదలు పెట్టినారు.సంక్రాంతికి ఊర్లోకి వెళ్లి ప్రజలు ఇంట్లో విలువైన వస్తువులు ఉంచకుండా బ్యాంకు లాకర్లో జమ చేయవలెను. ఇల్లు తలాలు వేసి ఊరికి వెళ్లే ముందు పోలీస్ స్టేషన్లో ఇంటిమేషన్ ఇవ్వడం మరియు చుట్టుపక్కన నమ్మకమైన వాళ్లకు చెప్పి జాగ్రత్త పడవలెను. ఊరికి వెళ్లే విషయాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేయకూడదు. ఇంటి పరిసర ప్రాంతాల్లో నైట్ విజన్ , హై రిజల్యూషన్ సీసీటీవీ కేంద్రాలను ఏర్పాటు చేసుకోవా లి. ఊరికి వెళ్లాల్సి వస్తే సెంట్రల్ లాక్ సిస్టం మాత్రమే వాడండి. ఇంటి తలుపుల ముందు చెప్పులు ఉంచండి. బయట గేటుకి లోపల నుండి తాళం వేయండి. ఇంట్లో ముందు గదిలో లైట్ వేసి ఉంచండి. పేపర్ బాయ్ మరియు పాలు వేసే వాళ్లకి రావద్దని చెప్పండి. ఇంట్లో ఇనుప బీరువా లో ఎట్టి పరిస్థితుల్లో నగదు మరియు బంగారం ఆభరణాలు పెట్టకండి. బయటకు వెళ్ళినప్పుడు వాకిట్లో ముగ్గులు వేసేటప్పుడు మెడలోని బంగారన్న ఆభరణాలు జాగ్రత్త. మీకు ఎవరి పైన అనుమానం వస్తే 112 నెంబర్ కి కానీ లేదా పోలీస్ స్టేషన్లో తెలియజేయగలరు..

# కోటప్పకొండ తిరునాళ్లను విజయవంతం చేద్దాం : పల్నాడు జిల్లా కలెక్టర్, ఎస్పీ




నరసరావుపేట ( ప్రశ్న న్యూస్ )జిల్లా అధికారులు సమన్వయంతో పని చేసి కోటప్పకొండ తిరునాళ్లను విజయ వంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా , ఎస్పీ కృష్ణారావు లు పిలుపునిచ్చారు. మహాశివరాత్రి సందర్భంగా కోటప్పకొండ లో జరుగుతున్న ఉత్సవాలలో భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం ఉదయం నరసరావుపేట కోటప్పకొండ తిరునాళ్ల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా మాట్లాడుతూ ప్రభలు తరలింపుకు ఎటువంటి అంతరాయం కలగకుండా రోడ్లను తీర్చిదిద్దాలన్నారు. ప్రభల రాకపోకలకు విద్యుత్ వైర్లు తగలకుండా చర్యలు తీసుకోవాలి అన్నారు. పారిశుధ్య నిర్వహణ, మంచినీటి సరఫరాను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఎప్పటికప్పుడు పడిన వ్యర్థాలను తీసే విధంగా సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. క్యూలైన్లో ఉండే భక్తులకు మంచినీళ్ల ప్యాట్లు అందజేయాలని కోరారు. కొండ క్రింద నుండి కొండపై వరకు భక్తుల తరలింపుకు ఘాట్ రోడ్డుకు అనువైన అవసరమైన బస్సులను ఏర్పాటు చేయాలన్నారు.108 వాహనాలు, క్యూలైన్ల వద్ద, మెట్ల మార్గంలో, కొండపైన మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలన్నారు .ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలనీ అదనపు వాహన డ్రైవర్లు, మెకానికులు, భారీగా ఆర్టీసీ సిబ్బంది అందుబాటులో ఉంచాలని తెలిపారు. దేవాదాయ శాఖ అధికారులు అన్ని శాఖల అధికారులను సమన్వయ పరుచుకొని, అధికారు లందరితో కలిసి పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో తిరుణాళ్ళ నిర్వహించేందుకు భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సమావేశంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలు, కళాశాలలకు 10 నుంచి 16 వరకు సంక్రాంతి సెలవులు



**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** తెలుగు లోగిళ్లల్లో మరో వారం రోజుల్లో సంక్రాంతి పండగ సందడి నెలకొనబోతోంది. దీనికోసం రెండు తెలుగు రాష్ట్రాలు సిద్ధమౌతోన్నాయి. ఇంటి ముందు రంగవల్లులు, కోడిపందేలు, గంగిరెద్దుల ఆటలతో వారం రోజుల పాటు ఏపీ, తెలంగాణల్లో పండగ కోలాహలం ఏర్పడనుంది. తెలుగువారికి సంక్రాంతి పెద్ద పండుగ. కుటుంబ సభ్యుల మధ్య ఆనందోత్సాహాలతో ఈ పండగను జరుపుకోవడానికి దూరప్రాంతాల నుంచే కాకుండా విదేశాల నుంచి సైతం స్వస్థలాలకు తరలి వెళ్లడం ఆనవాయితీ.ఈ నేపథ్యంలో పాఠశాలలు, కాలేజీలకు సెలవులను తెలంగాణ ప్రభుత్వం ఖరారు చేసింది. పాఠశాలల సంక్రాంతి సెలవులను పొడిగించింది. ఈ మేరకు పాఠశాల విద్య మంత్రిత్వ శాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారు. దీని ప్రకారం తెలంగాణలో అన్నిప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, ఇతర విద్యాసంస్థలకు ఈ నెల 10 నుండి 16వ తేదీ వరకూ సెలవులు లభించాయి. వచ్చే శనివారం నాడు మూత పడే స్కూళ్లు, మళ్లీ తెరుచుకునేది ఆ తరువాతి శనివారమే. నెల 14వ తేదీన బుధవారం నాడు సంక్రాంతి పండగ సందడి మొదలవుతుంది. ఆ రోజున భోగి,15వ తేదీ గురువారం సంక్రాంతి, ఆ మరుసటి రోజు కనుమ పండగ. అప్పటివరకూ అంటే శుక్రవారం వరకూ సెలవులు కొనసాగుతాయి. పాఠశాలలు మళ్లీ తెరచుకునేది 17వ తేదీ శనివారం నాడే. మొత్తంగా వారం రోజుల పాటు తెలంగాణలో సంక్రాంతి కోలాహలం కనిపించబోతోంది. రాష్ట్రంలోని అన్ని పాఠశాలలు ఈ ఉత్తర్వులను పాటించాలని నవీన్ నికోలస్ తెలిపారు.

## ప్రజా సంక్షమమే ధ్యేయంగా

# సర్పంచ్ ఏనుగుల కనుకయ్య చర్యలు

- ఇచ్చిన హామీ మేరకు రూ.1 కే 20 లీ.మినరల్ వాటర్ సేవలు ప్రారంభం
- హామీలను దశలవారీగా అమలు చేస్తా
- విలాసాగర్ సర్పంచ్ : ఏనుగుల కనుకయ్య



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని విలాసాగర్ గ్రామంలో మంగళవారం గ్రామ సర్పంచ్ ఏనుగుల కనుకయ్య పంచాయతీ ఎన్నికల హామీ మేరకు రూ.1కే 20 లీటర్ల మినరల్ వాటర్ అందించే సేవలను ఉప సర్పంచ్ పొత్తూరి శైలజ,పాలకవర్గం సభ్యులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఏనుగుల



కనుకయ్య మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఇంటికి శుద్ధమైన తాగునీరు అందాలన్నదే మా లక్ష్యం. ప్రజలపై భారం పడకుండా, నాణ్యమైన మినరల్ వాటర్‌ను చౌక ధరకు అందించేందుకు ఈ సేవలు ప్రారంభించాం. ఇచ్చిన మాటకు కట్టుబడి, గ్రామాభివృద్ధి పనులను వరుసగా అమలు చేస్తాం. ప్రజల సహకారంతో విలాసాగర్‌ను ఆరోగ్యవంతమైన,అభివృద్ధి చెందిన గ్రామంగా తీర్చిదిద్దుతాం" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు,గ్రామ పెద్దలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను ఓడగొట్టేది ప్రజలు మాత్రమే...

- సమాజానికి దుద్దిళ్ల కుటుంబం ఏం చేయలే
- సూక్ష్మంగా ఆలోచన చేస్తేనే మార్పు సాధ్యం
- ప్రజల పక్షన పోరాటంలో ముందుంటాం
- మన పథకాలను బదనాం చేసి బంద్ చేస్తుండ్లు
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్




**మంథని ( ప్రశ్న న్యూస్)** రాష్ట్రమంతా ఒకవైపు వెళ్తే మంథని నియోజకవర్గం మాత్రం మరో వైపు వెళ్తుందని, కాంగ్రెస్‌ను ఓడగొట్టేది మాత్రం ప్రజలేనని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మంగళవారం సాయంత్రం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆనాడు ఎన్‌టీ రామారావు ప్రభంజనం ఉన్న సమయంలో రాష్ట్రమంత్రా టీడీపీ హవా కొనసాగితే మంథనిలో మాత్రం కాంగ్రెస్ పార్టీ గెలిచిందన్నారు. అటుతర్వాత కూడా చంద్రబాబు నాయుడి హయాంలో సైతం టీడీపీ ప్రభుత్వం అధికారంలో వస్తే ఇక్కడ కాంగ్రెస్ గెలిచిందన్నారు. కానీ 1994, 2014లో మాత్రం ప్రజలకు కోపం వచ్చి కాంగ్రెస్ పార్టీని ఓడగొట్టారని ఆయన గుర్తు చేశారు. అయితే ప్రజాస్వామ్యదేశంలో రాజ్యాంగాన్ని, ఓటు అనే ఆయుధాన్ని వాడుకుని అనేక ఏండ్లు దుద్దిళ్ల కుటుంబం రాజ్యాం ఏలుతున్నారని అన్నారు. మనల్ని ఏలే నాయకులకు ముందుచూపు లేకపోవడం, సమాజంపై చిత్తశుద్ది లేకపోవడంతో ఇన్నేళ్లయినా ఇంకా అట్టడుగు వర్గాలుగానే మిగిలిపోయామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అట్టడుగు వర్గాల అభివృద్ది కోసమే తాను పోరాటం చేస్తున్నానని అన్నారు. ఆనాడు మనం అభివృద్దిలోకి రావాలని మహనీయులు రాజ్యాంగం, ఓటు హక్కు కల్పించారని, అయినా ఇప్పటి వరకు రాజ్యాంగం, ఓటు విలువ అర్థంకాకపోవడం బాధాకరమన్నారు. నియోజకవర్గంలోని ప్రతి అంశాన్నిసూక్ష్మంగా పరిశీలించాలని, అన్నిఅవగతం చేసుకోవాలని తాను పదేపదే చెప్తున్నానని అన్నారు. ముఖ్యంగా మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ రాజకీయ చతురత, నీతిని అర్థం చేసుకోవాలన్నారు. అవలీలగా ఈ సమాజాన్ని వాడుకుని వదిలేస్తాడని ఆయన విమర్శించారు. అయితే మనం చిన్న చిన్న విషయాలపైనే ఆలోచన చేస్తామని, ఇటీవల సర్పంచ్ ఎన్నికల సమయంలో అ్కపల్లి సర్పంచ్‌గా ఓదమ్మ పేరును ఖరారు చేస్తే ఆమె ఎన్నిసార్లు పోటీ చేస్తదని ప్రశ్నించారని అన్నారు. అయితే ఓదమ్మ ఎన్నిసార్లు పోటీ చేస్తదని ప్రశ్నిస్తున్నారని, కానీ కాంగ్రెస్‌పార్టీలోని నాయకులు మంథని ఎమ్మెల్యేగా దుద్దిళ్ల కుటుంబానికి ఎన్నిసార్లు టికెట్ ఇస్తరని, మాందుకు ఇయ్యరని అడుగడం లేదన్నారు. అంతేకాకుండా మంథని ప్రజలు సైతం దుద్దిళ్లకు ఎందుకు ఇన్నిసార్లు ఓట్లు వేయాలని ఆలోచన చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. అంటే చిన్నస్థాయిలోనే మన ఆలోచన ఉంటుందని అర్థం చేసుకోవాలన్నారు. ఈనాడు మనం ప్రజల పక్షన నిలబడిపోరాటం చేయడం మూలంగానే అనేక అభివృద్ది పనులు చేసేందుకు ముందుకు వస్తున్నారని, మంథని వద్ద వద్దంటూ ఆరెంద మానేరుపై బ్రిడ్జి గురించి మాట్లాడితే వెంటనే మంజూరీ చేశారని ఆయన గుర్తు చేశారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో బస్టాండ్ అభివృద్ది కోసం ఎమ్మెల్యే నిధులు కేటాయించడం జరిగిందని, ఇలా ఎక్కడా జరుగదనే విషయాన్నిప్రతి ఒక్కరు గమనించాలన్నారు. తాను ఎప్పుడు సూక్ష్మంగా ఆలోచన చేస్తూ ముందుకు సాగుతానన్నారు. అయితే గతంలో ఎన్నికలు జరిగిన తర్వాత మంథనిలో బీఆర్ఎస్ పార్టీ ఉంటుందా అనుకున్న క్రమంలో మంథనిలో బీఆర్ఎస్ పార్టీనే బలంగా ఉందని చూపించిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులను ఆయన కొనియాడారు. అంతేకాకుండ మహరాష్ట్ర చత్తీస్‌ఘడ్ రాష్ట్ర సరిహద్దుప్రాంతంలోని ఆయా మండలాల కార్యకర్తల ధైర్యం మరువలేనిదన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో సర్పంచ్‌లుగా పోటీ చేసి ఒకటి రెండు ఓట్లతో ఓడిపోయినా మధన్నా మేం ఓడినా గెలిచినట్లేనంటూ తనకు ధైర్యం చెప్పారని, మీరే మాకు ఆదర్శమంటూ చెప్పడం నా అదృష్టమని ఆయన అన్నారు. ఈనాడు బీఆర్ఎస్ ప్రభుత్వంలో అమలు చేస్తున్న పథకాలను బదనాం చేస్తూ బంద్ చేస్తున్నారని, ఒక్కోపథకాన్ని ఒక్కో మచ్చవేసి బంద్‌చేశారని ఆయన గుర్తు చేశారు. ఇవన్నీ ప్రజల్లోకి తీస్కుల్లి ప్రజలను చైతన్యం చేయాలన్నారు, ప్రజలు చైతన్యంచెందితేనే కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్తారని ఆయన అన్నారు. ఏనాడు పైసలతోనే గెలుపు వస్తుందని అనుకోవద్దని, ప్రజల విశ్వాసం పొందితే విజయం సాధ్యమవుతుందని ఆయన ఈసందర్భంగా కార్యకర్తలు, నాయకులు భరోసా కల్పించారు.

# హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కు వేమూరి నాగేశ్వరావు పాన్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ గా ఎంపిక



**హైదరాబాదు (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలో కార్యకలాపాలు కొనసాగిస్తున్న. హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము కి చెందిన వేమూరి నాగేశ్వరావు ని పాన్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ గా నియమించినట్టు హెడ్ సంస్థ చైర్మన్ మాధవ్ ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వేమూరి నాగేశ్వరావు పత్రిక ప్రతినిధులతో మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి నన్ను నియమించినందుకు చైర్మన్ మాధవ్ కు నా నియామకానికి కృషిచేసిన జాతీయ ప్రధాన కార్యదర్శి సతీష్ దేవరకొండ ఆంధ్రప్రదేశ్ మహిళా అధ్యక్షురాలు కంభంపాటి మాధవి ఆంధ్రప్రదేశ్ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ గొర్రెపాటి సుధా కు ధన్యవాదాలు తెలియజేసుకుంటు నా శక్తి మేరకు సంస్థ ఎదుగుదలకు కృషి చేస్తానని బాధితులకు అండదండగా ఉంటానని బాధితులకు న్యాయం లభించే లాగా పోరాటం చేస్తానని మా హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తరఫున. మానవ హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉంటామని తెలిపారు. పదవి స్వీకరించినందుకుగాను సంస్థ సభ్యులు, మా నియమాకం సామాజిక బాధ్యతను మరింత పెంచినట్లు ఉంది, అని వారు తెలిపారు. ఈ సందర్భంగా ట్రస్టు సభ్యులు, స్థానిక ప్రముఖులు, సామాజిక కార్యకర్తలు... నూతనంగా నియమితులైన పాన్ ఇండియా వైస్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.

## స్వాములకు అండగా నిలబడ్డ

# ఎర్రకుంట మహిళా మండలి



నాచారం (ప్రశ్న న్యూస్) ఎర్రగుంట మహిళా మండలి భవనం యందు శ్రీఅయ్యప్ప స్వామి దీక్ష తీసుకున్న భక్తులకు ప్రతి సంవత్సరం మాకు అండగా ఉంటూ మాకు గత 22 సంవత్సరాల నుండి చేయూతనిస్తు మాకు అండగా నిలుస్తున్న మహిళా మండలి సభ్యులకు, బస్తివాస్తులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము. వీరందరికీ అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆ అయ్యప్పని ప్రార్థిస్తూ మా యొక్క యాత్ర కొనసాగిస్తున్నాం ఇలాగే ప్రతి సంవత్సరం అయ్యప్ప స్వాములకు తోడుండాలని ఆ భగవంతుని కోరుకుంటూ మా యొక్క యాత్ర ప్రారంభం చేస్తున్నాం అని సామల తెలిపారు. రోజు దీక్షను పూర్తి చేసుకుని శ్రీ మణికంఠ సేవా సమితి సభ్యులు ఉదయం 6 గంటలకు ఎర్రగుంట మహిళా మండలి భవనంలో ఇరుముడిని ధరించుకొని శబరి యాత్రకు బయలుదేరిన ఎర్రగుంట శ్రీ మణికంఠ సేవా సమితి స్వాములు ఎ.శంకర్ గురు స్వామి బొడ్డు.శివ అద్వైత్ ఉచిన్నా గురుస్వామి రమేష్ గురుస్వామి మనోజ్ కన్నయ్య స్వామి సంతోష్ కన్నయ్య స్వామి ప్రణీత్ కన్య స్వామి .మన్మధరావు గదాస్వామి అనిల్ గంటస్వామి నాగరాజు గంటస్వామి రమేష్ పేరుస్వామి వెంకటేష్ పేరుస్వామి అశోక్ గురుస్వామి కొరపాక అంజి శ్రీ మూర్తి నాగరాజు మహేష్ కనకరాజు శబరి యాత్రలో కలసి యాత్రకు బయలుదేరి వెళ్లారు.

# చొప్పదండి మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయం

- చొప్పదండి అభివృద్ధి బీఆర్ఎస్ ప్రభుత్వానిదే
- 420 హామీలతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేసింది
- చొప్పదండి మాజీ ఎమ్మెల్యే : సుంకె రవిశంకర్



**చొప్పదండి (ప్రశ్న న్యూస్)** రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో గులాబీ జెండానే ఎగురుతుందని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం చొప్పదండి పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పట్టణ ప్రగతి ద్వారా చొప్పదండి మున్సిపాలిటీకి రూ.120 కోట్ల నిధులతో అభివృద్ధి జరిగిందన్నారు. సెంట్రల్ లైటింగ్ తదితర పెండింగ్ పనులను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 420 హామీలతో ప్రజలను మోసం చేసిందని విమర్శించారు.ఈ సమావేశంలో జిల్లా గ్రంథలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, పట్టణాధ్యక్షుడు లోక రాజేశ్వర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొత్త గంగారెడ్డి, మాజీ కౌన్సిలర్లు కొత్తూరు మహేష్,మున్సిపల్ మాజీ కో – ఆప్షన్ అజ్జు, మాడూల్ శ్రీనివాస్, నాయకులు మాచర్ల వినయ్, నలుమాచు రామకృష్ణ, దండె కృష్ణ, బత్తిని సంపత్, మహేష్ ని మల్లేశం, శెట్టిపల్లి పద్మ, గాండ్ల లక్ష్మణ్, జహీర్, పెద్దెల్లి అనిల్, మావూరం మహేష్, నరేష్, రావన్,తదితర నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆడపడుచుల కళాప్రతిభ దిశగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

- ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి సౌజన్యంతో బహుమతులు ప్రధానం
- విలాసాగర్ గ్రామ సర్పంచ్ : ఏనుగుల కనుకయ్య



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని విలాసాగర్ గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో,ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి. నరేందర్ సౌజన్యంతో గ్రామంలోని ఆడపడుచులకు, మహిళలకు సంక్రాంతి పండుగ ను పురస్కరించుకొని ముగ్గుల పోటీలను మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను,పాల్గొన్నవారికి సైతం కన్సోలేషన్ బహుమతులను ప్రధానం చేశారు.అనంతరం గ్రామ సర్పంచ్ ఏనుగుల కనుకయ్య మాట్లాడుతూ "తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను తరతరాలకు చేరవేయడంలో సంక్రాంతి పండుగకు ప్రత్యేక స్థానం ఉంది. ముఖ్యంగా ఆడపడుచులు, మహిళలు వేసే ముగ్గులు మన గ్రామాల కళాత్మకతకు ప్రతీక. ఇలాంటి పోటీల ద్వారా మహిళల్లోని సృజనాత్మకత వెలుగులోకి రావడమే కాకుండా, గ్రామంలో సాంస్కృతిక ఉత్సాహం పెరుగుతుంది.గ్రామంలోని మహిళలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ ముగ్గుల పోటీలను నిర్వహించాం. ఈ కార్యక్ర మానికి సహకరించిన వి. నరేందర్ రెడ్డి కి,గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు. భవిష్యత్తులోనూ ఇలాంటి సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాలు కొనసాగిస్తామని" తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ పొత్తూరి శైలజ,పాలకవర్గం సభ్యులు,యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు ఏనుగుల అనిల్ కుమార్,జడ్పీ హై స్కూల్ ఉపాధ్యాయ బృందం,గ్రామ యువత, గ్రామ ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



# గుంతల నగరంగా మారిన హైదరాబాద్

- రోడ్ల మరమ్మత్తులు కాగితాలకేనా.?
- చేతులు దులుపుకుంటున్న జీహెచ్ఎంసి అధికారులు
- నిధులు వచ్చిన పట్టించుకోని కార్పొరేటర్లు
- నియోజకవర్గ సమస్యలను గాలికి వదిలేసిన ఎమ్మెల్యేలు

**(ఆర్ కె ప్రశ్న న్యూస్ బ్యూరో)**




హైదరాబాద్ మహానగరం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని పాలకులు చెప్పుకుంటున్నా, రోడ్ల వాస్తవ పరిస్థితి మాత్రం ఆ మాటలను ఎద్దేవా చేస్తోంది. ప్రధాన రహదారుల నుంచి కాలనీ, బస్తీ వీధుల వరకు గుంతలే రాజ్యమేలుతున్నాయి. రోడ్ల మరమ్మత్తులు నిజంగా జరుగుతున్నాయా.? లేక ఫైళ్లలోనే పూర్తయ్యాయా.? అన్న అనుమానాలు ప్రజల్లో బలపడుతున్నాయి.

### ప్రధాన రహదారులపై గుంతల ముప్పు..

నగరంలోని కీలక రహదారులపై వాహనాలు నడపడం అంటే ప్రమాదంతో చెలగాటమే. వర్షం కురిస్తే గుంతలు నీటితో నిండిపోతున్నాయి. ఎక్కడ రోడ్డుందో, ఎక్కడ గుంత ఉందో తెలియని పరిస్థితి. ఖరీదైన వాహనాలు దెబ్బతినడం, ద్విచక్ర వాహనదారులు కిందపడడం సాధారణమైపోయింది. వాహనాలపై గుంతలో ప్రయాణించి వెన్నుపూస దెబ్బతిని రోగులుగా మారుతున్నారు. అయిన అధికారులు పాలకులలో చలనం లేకుండా పోయింది.

### కాలనీ, బస్తీల్లో మరింత దారుణం..

ప్రధాన రహదారుల పరిస్థితి ఇదైతే, కాలనీ, బస్తీల్లో పరిస్థితి మరింత అధ్వాన్నంగా ఉంది. వేసిన 5 సంవత్సరాలలోపే సీసీ రోడ్లు పగిలిపోవడం, బీటీ రోడ్లు పూర్తిగా తుడిచిపోవడం వల్ల నడవడానికే ఇబ్బందిగా మారింది. ఎక్కడ చూసినా నాసిరకమైన రోడ్లే వేస్తూ కోట్లలో బిల్లులు చేస్తూ అందినకాడికి అధికారులు కాంట్రాక్టర్లు దోచుకుంటున్నారు. పిల్లలు పాఠశాలకు వెళ్లాలంటే భయం, వృద్ధులు బయటకు రావాలంటే ఆందోళన.

### పర్యవేక్షణ ఎక్కడ.?

రోడ్ల మరమ్మత్తులపై డిప్యూటీ కమిషనర్లు, ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాల్సి ఉండగా అది పూర్తిగా లోపించిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. నాసిరకం పనులు చేసిన కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోకపోవడం వల్లే రోడ్లు నెల రోజులు కూడా నిలవడం లేదని నగరవాసులు మండిపడుతున్నారు. ఇక కార్పొరేటర్లైతే కమిషన్ తీసుకోవడం తప్ప ప్రజల సమస్యను ఏనాడు పట్టించుకున్న దాఖలాలు లేవు. గ్రేటర్ హైదరాబాద్ లో కార్పొరేటర్లు అంటేనే ప్రజలు జంకుతున్నారు. అక్రమ నిర్మాణాల వద్ద వసూళ్లకు తప్ప ప్రజల సమస్యలను ఏనాడు పట్టించుకున్న పాపాన పోలేదని కేవలం డబ్బు సంపాదనకే తప్ప ప్రజల సమస్యలను తీర్చడానికి ఒక్క కార్పొరేటర్ కూడా కనిపించడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ఫిర్యాదులకే పరిమితమైన పాలన..

ప్రజలు ఫిర్యాదు చేస్తే అధికారులు చూస్తాం, పరిశీలిస్తామని చెప్పడం తప్ప ఏ రోజు సమస్యను తీర్చిన దాఖలాలు కనిపించడం లేదు పెద్ద పెద్ద ప్రమాదాలు జరిగినప్పుడే స్పందన తప్ప ప్రజల సమస్యలపై అధికారులు అసలు స్పందించడం లేదన్న ఆరోపణలు జోరుగా ఉన్నాయి దానికి తగ్గట్టుగా స్థానిక ఎమ్మెల్యేలు కూడా ప్రజల సమస్యలను గాలికి వదిలేస్తున్నారు అని ప్రజలు మండిపడుతున్నారు. అధికారుల పరిశీలనల ఫలితం రోడ్లపై కనిపించడం లేదు. కొన్ని చోట్ల గుంతలను తాత్కాలికంగా మట్టితో పూడ్చి చేతులు దులుపుకుంటున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే రోడ్లే కాకుండా ప్రజల సహనమూ పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉంది. దానితో ఏదో ఒక రోజు ప్రజలు అధికారులను పాలకులను నిలదీయడం తప్పదేమో.?

### ప్రమాదాలకు ఎవరు బాధ్యులు.?




గుంతల కారణంగా జరిగే ప్రమాదాలకు బాధ్యత ఎవరిది.? అన్న ప్రశ్నకు సమాధానం కనిపించడం లేదు. ప్రతి ప్రమాదం తర్వాత 'విచారణ జరుగుతుంది' అనే మాట తప్ప, కఠిన చర్యలు మాత్రం కనిపించడం లేదు. దీనికి అంతా కారణం ప్రజాప్రతినిధులే స్థానిక ఎమ్మెల్యేల, మంత్రుల నిర్లక్ష్యమే అన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### ప్రజల స్పష్టమైన డిమాండ్, నగరవాసులు కోరేది ఒక్కటే..

తాత్కాలిక పూడికలు కాదు, నాణ్యమైన శాశ్వత రోడ్లు
పనులపై కఠిన పర్యవేక్షణ
బాధ్యతారాహిత్యంపై అధికారులపై చర్యలు
హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యాలు పత్రిక ప్రకటనలకు, మాటలకే పరిమితమా.? ప్రభుత్వం కనీసం గుంతలు లేని రోడ్లు కూడా ఇవ్వలేని పరిస్థితిపై ప్రజా ప్రతినిధులు, అధికారులు ఇప్పటికైనా ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# అమరావతికి పర్యాటక శోభ

## - కృష్ణా తీరంలో మెరీనా వాటర్ ఫ్రంట్

అమరావతి (ప్రశ్న న్యూస్) నవ్యాంధ్ర రాజధాని అమరావతికి పర్యాటక రంగంలో సరికొత్త శోభను తీసుకువచ్చే దిశగా ప్రభుత్వం కీలక అడుగు వేసింది. కృష్ణా నదీ తీరాన్ని అంతర్జాతీయ స్థాయిలో ః మెరీనా వాటర్ ఫ్రంట్ఃగా అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. మంగళవారం నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 57వ సీఆర్డీఏ అథరిటీ సమావేశంలో ఈ ప్రతిపాదనలకు ఆమోదముద్ర వేశారు. అమరావతిని ప్రపంచ పటంలో ఒక ప్రత్యేక పర్యాటక కేంద్రంగా నిలపాలన్న లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. మెరీనా వాటర్ ఫ్రంట్‌లో భాగంగా జెట్టీలు, పర్యాటకుల కోసం లీజర్ బోట్లు, ఫుడ్ ప్లాజాలు, ఆహ్లాదాన్ని పంచే ల్యాండ్‌స్కేప్ పనులను ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ) పద్ధతిలో చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. దీనికి సంబంధించి వెంటనే టెండర్లు పిలవాలని ఆదేశించారు. వాటర్ ఫ్రంట్ రూపకల్పన కోసం ఒక సమగ్ర మాస్టర్ ప్లాన్‌ను సిద్ధం చేయాలని, రివర్ ఫ్రంట్‌తో పాటు వాటర్ స్పోర్ట్స్ యాక్టివిటీస్‌కు కూడా ఇందులో చోటు కల్పించాలని స్పష్టం చేశారు. ఃబ్లూ-గ్రీన్ సిటీఃగా అమరావతిని తీర్చిదిద్దే ప్రణాళికలో భాగంగా అంతర్గత కాలువల నిర్మాణం, సుందరీకరణ పనులు వేగవంతం చేయాలన్నారు. ప్రకాశం బ్యారేజీకి ఎగువన నిర్మించనున్న నూతన బ్యారేజీతో రాజధానికి నీటి వనరులు సమృద్ధిగా అందుబాటులోకి వస్తాయని చంద్రబాబు వివరించారు. దీనివల్ల కృష్ణా నదికి ఇరువైపులా అద్భుతమైన వాటర్ ఫ్రంట్‌ను అభివృద్ధి చేసుకునేందుకు వీలు కలుగుతుందని తెలిపారు. నదిలో ఉన్న ఐల్యాండ్స్‌ను కూడా పర్యాటకపరంగా ఎలా అభివృద్ధి చేయవచ్చో పరిశీలించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో మరికొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రాజధాని కోసం భూములిచ్చిన భూమిలేని నిరుపేదలకు ఇస్తున్న పెన్షన్‌ను, తల్లిదండ్రులను కోల్పోయిన మైనర్ అనాథలకు కూడా వర్తింపజేయాలని నిర్ణయించారు. దీని ప్రకారం అర్హులైన మైనర్లకు నెలకు రూ.5,000 చొప్పున పెన్షన్ అందనుంది. అదేవిధంగా, రైతులకు కేటాయించిన ప్లాట్లలో వాస్తురీత్యా అనుకూలంగా లేని 112 ఃవీధిశూలాః ప్లాట్లకు బదులుగా మరోచోట ప్రత్యామ్నాయ ప్లాట్లను కేటాయించేందుకు అంగీకారం తెలిపారు. అయితే, మ్యుటేషన్ పూర్తికాని, థర్డ్ పార్టీకి విక్రయించని ప్లాట్లకు మాత్రమే ఈ అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని సీఎం నొక్కిచెప్పారు. అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్



(ఏడీసీఎల్), సీఆర్డీఏ సంస్థలు ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. ఇందుకోసం ప్రత్యేక రెవెన్యూ మోడల్స్‌ను అధ్యయనం చేయాలని, ఆస్తులను సమకూర్చుకుని సుస్థిర ఆదాయం పొందేలా రెండు సంస్థలు ఎదగాలని దిశానిర్దేశం చేశారు. అమరావతిలో తలపెట్టిన స్పోర్ట్స్ సిటీ వంటి ప్రాజెక్టుల కోసం ఖతార్ మోడల్‌ను అధ్యయనం చేయాలని సూచించారు. రాజధాని నిర్మాణ పనులన్నీ నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రి నారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, పురపాలక, సీఆర్డీఏ, ఆర్థిక శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణలో జర్నలిస్టుల జోలికి వస్తే

# ఊరుకోం-సుందర్ కల్లూరి

- సంఘాలు కాదు జర్నలిస్టుల సంక్షమమే మాకు ముఖ్యం.
- జర్నలిస్టులను వేరు చేసి చూడడం తగదు.
- చిన్న పత్రికలకు, డిజిటల్ మీడియాకు అక్రిడేషన్ ఇవ్వాలి.
- జీవో 252 ని పునఃసమీక్షించాలి.

హైదరాబాద్(ప్రశ్న న్యూస్) తెలంగాణలోని ప్రతీ జర్నలిస్ట్ కి న్యాయం జరగాలని రిపోర్టర్లు, డెస్క్ జర్నలిస్టులు, చిన్న పత్రికలు, డిజిటల్ మీడియా అంటూ వేరు చేయడం తగదని, జీవో 252 ని పునఃసమీక్షించాలని, అర్హులైన ప్రతీ జర్నలిస్ట్ కి అక్రిడేషన్ కార్డు ఇవ్వాలని, ప్రభుత్వం నుండి రావాల్సిన సంక్షమ పథకాలన్నీ జర్నలిస్టులకు అందాలని తెలంగాణ జర్నలిస్ట్ సంక్షమ సంఘం ఉపాధ్యక్షుడు సుందర్ కల్లూరి డిమాండ్ చేసారు. తెలంగాణ వ్యాప్తంగా విధి నిర్వహణలో ఉన్నటువంటి జర్నలిస్ట్ ల జోలికి వస్తే మాత్రం ఎంతటి వారైనా సరే ఉపేక్షించే ప్రసక్తే లేదంటూ హెచ్చరించారు. మీకు జరిగిన ఇబ్బంది మా దృష్టికి తీసుకొస్తే, తెలంగాణ జర్నలిస్టు సంక్షమ సంఘం మీ దగ్గరికి వచ్చి మీకు కొండంత అండగా ఉంటుందని జర్నలిస్టులందరికీ భరోసా ఇచ్చారు. ఈ నేపథ్యంలో మంగళవారం తెలంగాణ జర్నలిస్ట్ సంక్షమ సంఘం కార్యాలయంలో అధ్యక్షుడు ఆనం చిన్ని వెంకటేశ్వర్ రావు అధ్యక్షతన జరిగిన కార్యవర్గ సమావేశంలో ఉపాధ్యక్షుడు సుందర్ కల్లూరి, తెలంగాణ జర్నలిస్టు సంక్షమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌటి రామకృష్ణ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కీర్తీ సంతోష్ రాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వేణుగోపాల్, గ్రేటర్ హైదరాబాద్ నగర ప్రధాన కార్యదర్శి సాయి గౌడ్, తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



## కామారెడ్డి జిల్లాలో లంచం తీసుకుంటూ

# పట్టుబడ్డ తహసీల్దార్

- భూమి బదిలీ రిపోర్ట్ కోసం రూ.50 వేలు డిమాండ్
- ప్రైవేట్ వ్యక్తి ద్వారా లంచం స్వీకరిస్తూ ఏసీబీకి చిక్కిన వైనం
- తహసీల్దార్, మధ్యవర్తిని అరెస్ట్ చేసిన అధికారులు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)కామారెడ్డి జిల్లాలో ఓ తహసీల్దార్ లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. నాగిరెడ్డిపేట మండల తహసీల్దార్ యార్లగడ్డ శ్రీనివాసరావు, ఓ ప్రైవేట్ వ్యక్తితో కలిసి రూ.50,000 లంచం స్వీకరిస్తుండగా మంగళవారం ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళితే.. ఒక వ్యక్తి తన తండ్రి పేరు మీద ఉన్న వ్యవసాయ భూమిని తన పేరు మీదకు మార్చుకోవడానికి దరఖాస్తు చేసుకున్నాడు. ఈ ప్రక్రియలో అనుకూలంగా నివేదిక పంపేందుకు తహసీల్దార్ శ్రీనివాసరావు రూ.50,000 లంచం డిమాండ్ చేశాడు. ఈ మొత్తాన్ని చిన్నూరి అజయ్ అనే ప్రైవేట్ వ్యక్తి ద్వారా తనకు అందజేయాలని సూచించాడు. దీంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు.ఫిర్యాదు స్వీకరించిన ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో వల పన్నారు. బాధితుడు మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో అజయ్ ద్వారా డబ్బులు అందజేస్తుండగా అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. రసాయనం పూసిన నోట్లను స్వాధీనం చేసుకుని, వారి చేతులను పరీక్షించగా పాజిటివ్ రిజల్ట్ వచ్చింది. దీంతో తహసీల్దార్ శ్రీనివాసరావుతో పాటు మధ్యవర్తిగా వ్యవహరించిన అజయ్‌ను కూడా ఏసీబీ అరెస్ట్ చేసింది. అనంతరం ఇద్దరినీ హైదరాబాద్‌లోని నాంపల్లి ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపరిచారు. అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వ అధికారులు ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే తమ టోల్ ఫ్రీ నెంబర్ 1064కు లేదా వాట్సాప్ (9440446106), ఇతర సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా సమాచారం ఇవ్వాలని ఏసీబీ ప్రజలకు విజ్ఞప్తి చేసింది. ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేసింది.

## దేశ భవిష్యత్తును నిర్మించే మౌన కర్మాగారం

# సరస్వతి శిశు మందిర్

**- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**



**కరీంనగర్** (ప్రశ్న న్యూస్) నవ భారతాన్ని నిర్మించే శిల్పులు శిశుమందిర్ గురువులునేను ఇదే స్కూల్లో రేకుల షెడ్డు కింద చదువుకున్నా.సంస్కారం + సైన్స్+స్పోర్ట్స్= శిశు మందిర్ సంస్కారం, క్రమశిక్షణ, దేశభక్తి శిశు మందిర్ లోనే నేర్చుకున్నానా పార్లమెంట్ పరిధిలోని శిశు మందిర్ లకు పక్కా భవనాలు నిర్మిస్తా.నా పార్లమెంట్ పరిధిలోని శిశు మందిర్ లకు పక్కా భవనాలు నిర్మిస్తాశిశు మందిర్ లోని 9, 10వ తరగతి విద్యార్థులందరికీ సైకిళ్లు ఇస్తున్నాల్యాప్ టాప్ లు, ఇతర సౌకర్యాలు కల్పించేందుకు క్రుషి చేస్తా.శిశు మందిర్ లో చదువుకోవడం నా అద్రుష్టం చదువుకోలేక పోవడం నా పిల్లల దురద్రుష్టంపాలకుల నిర్లక్ష్యంవల్ల పాఠశాలల్లో విద్యా వ్యవస్థ నిర్వీర్యమవుతోంది.కనీస సౌకర్యాల్లేక అల్లాడుతున్నాయివిద్యార్థులకు రూ.5 లక్షల భరోసా కార్డు ఊసే లేదు,యువతకు స్కూటీ హామీ జాడే లేదు,ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు టెన్త్, ఇంటర్, డిగ్రీ, పీజీ వారీగా డబ్బులిస్తామని ఆశ చూపారుసర్కార్ హామీలు, నిధులపై ఆధారపడకుండా పిల్లల భవిష్యత్తుకు పాటుపడుతున్న సంస్థ శిశు మందిర్.కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు:కరీంనగర్ సరస్వతి శిశు మందిర్ లో క్రీడా జ్యోతిని వెలిగించి ఖేల్ ఖుద్ కార్యక్రమాన్ని ప్రారంభించిన బండి సంజయ్.పిల్లలతో కలిసి వాలీబాల్ ఆడిన కేంద్ర మంత్రి.దేశ భవిష్యత్తును నిర్మించే మౌన కర్మాగారం సరస్వతి శిశు మందిర్ అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. నవ భారతాన్ని నిర్మాణానికి క్రుషి చేసే శిల్పులు శిశుమందిర్ గురువులని కొనియాడారు. ఇంత గొప్ప స్కూల్ లో చదువుకోవడం గర్వంగా ఉందన్నారు. సంస్కారం, క్రమశిక్షణ, దేశభక్తి, ధర్మం వంటి అంశాలు శిశు మందిర్ లోనే నేర్చుకున్నానని తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని సరస్వతి శిశు మందిర్ పాఠశాలలన్నింటికీ పక్కా భవనాలు నిర్మించడంతోపాటు ల్యాప్ టాప్ సహా ఇతర సౌకర్యాలన్నీ కల్పించేందుకు క్రుషి చేస్తానని హామీ ఇచ్చారు. కరీంనగర్ లోని హౌజింగ్ బోర్డు కాలనీలోని సరస్వతి శిశు మందిర్ లో రెండు రోజుల పాటు నిర్వహించే ఆటల పోటీల ఖేల్ ఖుద్, ప్రారంభ కార్యక్రమానికి బండి సంజయ్ విచ్చేశారు. అఖండ జ్యోతి వెలిగించి ఆటల పోటీలను ప్రారంభించారు. పిల్లలతో కలిసి వాలీబాల్ ఆడారు. టీచర్లతో కలిసి ఫోటోలు దిగారు. అంతకుముందు పిల్లలను ఉద్దేశించి కేంద్ర మంత్రి మాట్లాడారు. ఏమన్నారంటే:సరస్వతి శిశు మందిర్ మీ స్కూలా? నా స్కూలా,ఇది మన స్కూల్. ఈ శిశు మందిర్ లో చదువుతోపాటు సంస్కారం కూడా నేర్పుతారు. శిశు మందిర్ అంటే ఒక బిల్డింగ్ గురించి కాదు,హంగు అర్భాటం కాదు దేశ భవిష్యత్తును మౌనంగా నిర్మిస్తున్న కర్మాగారం. మానవీయ విలువలను పెంపొదిస్తూ దేశ భవిష్యత్ కోసం నవ తరాన్ని తయారు చేయడంలో సరస్వతి శిశు మందిర్ విద్యాలయాలు ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఇందులో చదువుకోవడం మన అద్రుష్టం.శిశుమందిర్ లో చదువుకున్న ఎంతో మంది అధికారులు అయ్యారు. సాఫ్ట్ వేర్ ఉద్యోగులు అయ్యారు. రాజకీయ నేతలయ్యారు. శిశు మందిర్ లో చదువుకోవడంవల్లే నేను ఈ స్థాయికి చేరుకుని ప్రజలకు సేవ చేయగలుగుతున్నా. ఇక్కడ చదువుకున్న విద్యార్థులు ఆర్మీలో చేరి దేశానికి సేవ చేసేలా క్రుషి చేయాలని కోరుతున్నా.కార్పొరేట్ విద్యా సంస్థలు వచ్చాక డబ్బు సంపాదనలో పడి విద్య అనే పదాన్ని పూర్తిగా మార్చేశాయి. చదువు అంటే ర్యాంకులు, మార్కులు, ప్యాకేజీలు, ఫారిన్ కోసమే అన్నట్లుగా తయారైంది. శిశు మందిర్ వ్యాపారం చేయదు. సరస్వతి శిశుమందిర్ అంటే ప్రభుత్వ పాఠశాల కాదు. ప్రైవేట్ పాఠశాల అసలే కాదు. ప్రజల మనసుల్లో నడిచే విద్యా ఉద్యమం. ఇది లాభం కోసమో, ఫలితాల కోసం నడిపే సంస్థ కాదు ఒక లక్ష్యం కోసం నడిచే సంస్థ. భవిష్యత్తు కోసం పని చేసే సంస్థ. అణువణువూ దేశభక్తిని బోధించే సంస్థ. మార్కులు మనిషిని తయారు చేస్తాయా? ర్యాంకులు విలువలను నేర్పుతాయా, ప్యాకేజీలు దేశభక్తిని పెంచుతాయా? అసలు మన భారతదేశానికి ఎట్లాంటి విద్య కావాలి? మార్కులు, ర్యాంకులే కాదు దేశభక్తిని, సంపూర్ణ మనిషిని నిర్మించే విద్య కావాలి. అది సరస్వతి శిశుమందిర్ లోనే దొరుకుతుంది.ఉదయం ప్రార్థన, వందే మాతరం, భారత మాత చిత్రానికి నమస్కారం వంటి కార్యక్రమాలతో పిల్లల రక్తంలో విలువలను నేర్పుతారు. పిల్లలకు రామాయణం, మహా భారతం గొప్పతనాన్ని, అందులోని విలువలను నేర్పుతారు. గీతా సారాన్ని అర్థమయ్యేలా చెబుతారు. అదే సమయంలో మ్యాథ్స్, సైన్స్, టెక్నాలజీ విద్యను బోధిస్తారు. అందుకే సంస్కారం + సైన్స్+ స్పోర్ట్స్= శిశుమందిర్ విద్య అవుతుంది.సరస్వతి శిశుమందిర్ లో గురువు అంటే జీతం చూసే ఉద్యోగి కాదు, టైమ్ చూసే క్లర్క్ కాదు ఒక సాధకుడు. వీళ్లకు పెద్ద జీతాలు లేవు. పెద్ద పెద్ద వ్యాపార ప్రకటనలు ఉండవు. కానీ పెద్ద బాధ్యత ఉంది. దేశ భవిష్యత్తు భుజాల మీద వేసుకుంటారు

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588